# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం01 ఫిబ్రవరి 2025

Digital Edition


## పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది

# గుర్తుందా కేసీఆర్..

### కేసీఆర్ సరిగా నిలబడితే చాలు.. కొట్టుడు దేవుడెరుగు'.. సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఓడించి ఫామ్‌హౌజ్‌కు పరిమితం చేసినా కేసీఆర్‌లో అహంకారం తగ్గలేదని మండిపడ్డారు. ఫామ్‌హౌజ్ లో ఉండి స్టోరీలు చెప్పొద్దని సీరియస్ అయ్యారు. అసెంబ్లీకి వస్తే ప్రభుత్వం ఏం చేస్తుందో చెబుతామని అన్నారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే గుమ్మికింద పందికొక్కుల్లా మిగులు బడ్జెట్‌ను మింగేశారని ఆరోపించారు. అబద్ధాల వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. పార్లమెంట్‌లో గుండు సున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. అయినా.. మళ్లీ ఫామ్‌హౌజ్‌లో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని అన్నారు. రైతులకు రైతుభరోసా, విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత కరెంట్, మహిళలకు ఫ్రీ బస్, రూ.500 గ్యాస్ సిలిండర్స్, యువతకు 50 వేల ఉద్యోగాలు ఇలా అనే పథకాలు విజయవంతంగా అమలు చేశామని.. బీఆర్ఎస్ హయాంలో లాగా రాష్ట్రాన్ని దోచుకోవడం లేదని అన్నారు.





## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలకు ఎన్ఐఎన్ సహకారం తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది.రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఈ రకంగా రేవంత్ సర్కార్ మరో అడుగు ముందుకేసింది.ప్రభుత్వ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఆహార భద్రతతో పాటు నాణ్యత ప్రమాణాలను పెంపొందించేందుకు హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (జాతీయ పోషకాహార సంస్థ) సహకారం తీసుకుంటోంది. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్వర్యంలో రాష్ట్రంలో 268 రెసిడెన్షియల్ విద్యాసంస్థలున్నాయి. వీటిలో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు దాదాపు 1.70 లక్షల మంది విద్యార్థులున్నారు. వీరికి ప్రతిరోజు భోజనంతో పాటు స్నాక్స్ ను అందించే కామన్ డైట్ ప్రోగ్రాంను ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించింది.





## ఎన్నికల కోడ్ సాకుతో రైతు భరోసా ఆపొద్దు

## ఈసికి సమాధానమిచ్చిన కేజ్రీవాల్..

ప్రజా గొంతుక డెస్క్ యమునా వివాదంపై ఎన్నికల కమిషన్ (ఈసి) నోటీసుకు ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ సమాధానమిచ్చారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషీ, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌లతో కలిసి శుక్రవారం ఉదయం ఆయన ఈసి కార్యాలయానికి చేరుకున్నారు.హర్యానా నుండి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నది నీటిలో అమ్మోనియం కాలుష్య స్థాయిలు తీవ్రంగా, ప్రమాదకర స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. జనవరి 15 నుండి నీటిలో అమ్మోనియా స్థాయి (3.2 పిపిఎం) వేగంగా పెరగడం ప్రారంభమైందని, ప్రస్తుతం 7పిపిఎం స్థాయికి చేరుకుందని లేఖలో తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషీ హర్యానా సిఎంను సంప్రదించారని, అయినా ఫలితం లేదని అన్నారు. అనేక ప్రయత్నాలు చేసినా సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు.



## మేడిగడ్డ ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రచారం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రయోజనాలను ఎన్నడూ పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు ఓర్వలేనితనంతో మేడిగడ్డ ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు చేస్తున్నారని రాష్ట్ర జలవనరుల సంస్థ మాజీ చైర్మన్ వి ప్రకాశ్ తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'నీళ్లు- నిజాలు ' అనే అశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించ దలిచిన ఇచ్చంపల్లి ప్రాజెక్టు వల్ల తెలంగాణ కంటే చత్తీస్ గఢ్, ఆంధ్రాకే లాభం ఎక్కువని అన్నారు. ఈ విషయాన్ని గమనించిన కేసీఆర్ అధికారంలోకి రాగానే మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాల మాగాణాన్ని సాధించి చూపించారని తెలిపారు. అతి తక్కువ సమయంలో కాళేశ్వరం నిర్మించి రికార్డు సృష్టించారని అన్నారు. పదేళ్ల కాలంలో తెలంగాణ సాగునీటి రంగాన్ని ప్రపంచంలోనే మేటిగా నిలిపారని స్పష్టం చేశారు.




## ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ వేయనున్నట్టు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు.ఉమ్మడి ఏపీ, నవ్యాంధ్రలో 80 శాతం టీచర్ల నియామకం చేపట్టింది. టీడీపీనే అని గుర్తుకు చేసారు.ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నాం. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటున్నాం. విద్యాశాఖ కమిషనర్ ప్రతీ శుక్రవారం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటున్నారు. వారి సమస్యలు వింటున్నారు. టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నాం. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్నయాలు తీసుకునే వ్యవస్త కాదు..





## యం.ఏ. సిరాజ్ ఖాన్. టీపీసీసీ నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్.

ప్రజాగొంతుక న్యూస్ జనవరి 31,కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి మన మండలంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో మన నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మన ప్రియతమ నాయకులు దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ గారి సారథ్యంలో మండలంలోని మెజారిటీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి మండల అభివృద్ధికి సన్నద్ధం కావాలని మండల కాంగ్రెస్. యూత్ కాంగ్రెస్. మహిళా కాంగ్రెస్. %వాఎ. క%. బీసీ. విద్యార్థి నాయకులు కార్యకర్తలు అందరు మండలం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు పథకాలను. 1 రైతు రుణమాఫీ... 2..రైతు భరోసా... 3 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.,. 4.అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డు. 5.ఇందిరమ్మ ఇండ్లు.. 6..మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఒక్క సంవత్సరం లోనే దాదాపు 70.వేయిల ఉద్యోగాల నియామకాలు ఇట్టి పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి రాబోయో ఎంపీటీసీ. ఎంపీపీ. జడ్పీటీసీ స్థానాలల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు.



## అన్ని మతాల సంప్రదాయాలను గౌరవించేది కాంగ్రెస్సే కేఎల్ఆర్

జల్ పల్లి మున్సిపాలిటీలో ప్రతిష్టాత్మక గరిగుట్ట పెద్దమ్మతల్లిని దర్శించుకున్నా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు.

ఈనెల 8/9/10న జరిగే బోనాల జాతర ఏర్పాట్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కమిషనర్ సహా అధికార యంత్రాంగాన్ని కిచ్చెన్న కోరారు.ప్రతీమతాన్ని,సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే పార్టీ ఒక్క కాంగ్రెస్సేనని కేఎల్ఆర్ అన్నారు.-జల్ పల్లి పర్యటన ముగించుకుని తుక్కుగూడ మీదుగా కందుకూరు ఫంక్షన్ హాల్ ఓపెనింగ్ కు బయలుదేరిన కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి



## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

వరంగల్ తూర్పు ఖిలా వరంగల్ మండల పరిధి జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో కాలనీలలో గ్రామసభలను నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,లబ్ధిదారుల జాబితాలు విడుదల చేయడం జరిగింది.అయితే అందులో చాలా వరకు నిజమైన అర్హుల పేర్లు లేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ మాట్లాడుతూ.....కొందరు అర్హులైన వారు నిరసన వ్యక్తం చేసి డివిజన్ లో కాంగ్రెస్ వారికే ఎక్కువ శాతం లబ్ధిదారుల జాబితాలో పేర్లు ఉన్నాయి.అలా కాకుండా,నిజమైన అర్హులైన వారిని అందరిని గుర్తించి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయలని మరియు 41వ డివిజన్లో మిగితా డివిజన్ల లలో నిజమైన అర్హులకే పథకాలు అందేలా చూడలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మంద తిలక్, మైదం బాలు,మంద సతీష్,పోలేపాక భాస్కర్,బొల్లం సంజీవ,మైదం వంశీ,మైదం అరవింద్,ఎండి.అజారుద్దీన్,39వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె చేరాలు,కోట యాదగిరి(ఆర్.ఎం.పి)ఫకీర్,కారు శ్రీపాల్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని

నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకిర్:నల్లగొండ జిల్లా: జనవరి:31



నల్లగొండ జిల్లా పంచాయతీ అధికారి కలిసి ఆపరేటర్లకు ఉన్న వివిధ సమస్యలను వివరించడం జరిగింది అదేవిధంగా పెండింగ్ శాలరీల గురించి కూడా వివరించడం జరిగింది.ఇట్టి విషయంలో డిపివో సానుకూలంగా స్పందిస్తూ పెండింగ్ వేతనాలను తక్షణమే క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి హాజరు అయిన డిపిఎంకి మరియు తోటి ఆపరేటర్లకి కృతజ్ఞతలు తెలుపుతున్నాం

## పినపాక నూతన ఎంపీడీవో గా సునీల్ కుమార్.

ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు




పినపాక మండల ఎంపీడీవో గా సునీల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసిఘన స్వాగతం పలికారు.

## భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ కోశాధికారి సిరి ప్రగడ వసంతకి జన్మదిన శుభాకాంక్షలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా:జనవరి:31




శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుందరయ్య కాలనీలోని అంగన్వాడి పిల్లలకు శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షుడు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ ముఖ్య సలహాదారులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ సహాయ కార్యదర్శి మాద సైదులు రాము అంగన్వాడీ టీచర్ కే సుజాత తదితరులు పాల్గొని స్వీట్స్ నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు అంగన్వాడి పిల్లలకు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా భక్తాంజనేయ సేవా సంస్థ యొక్క కార్యవర్గం సిరి ప్రగడ వసంత,ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆ దేవున్ని కోరుకుంటున్నారని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు



## నియోజకవర్గ సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానన్న కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారీ కార్యాచరణలో భాగంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రజలందరికీ ప్రతి రోజు అందుబాటులో ఉంటానన్నారు.ఎవరు అధైర్యపడవద్దు మీ అందరికీ అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం:జనవరి:31

హైదరాబాద్ లోని,హాయత్ నగర్, యస్.వి ఫంక్షన్ హాల్ నందు,తిరుమలగిరి సాగర్ మండలం,గాత్ తండా గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మెగావత్ నంద నాయక్-మాత్రి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వధూవరులు రమేష్ -వైదేహిలను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,తాజా మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, షేక్ ముస్తాఫ,మెగావత్ భాషా నాయక్,గాత్ తండా గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు...




## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్-గండి మైసమ్మ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలనుండి వచ్చిన పిర్యాదులు సానుకూలంగా పరిశీలించారు.సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్థానని తెలియజేసారు.

## ఆరోగ్య సేవలపై కేంద్ర బృందం ఆరా

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 31/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(

కొత్తగూడెం) జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుతున్న వైద్యంపై పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కమిటీ సభ్యులు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య సేవలపై సమాచార సేకరించి లోపాలను గుర్తించి వాటిని సరిచేసుకునేలాగా ప్రభుత్వానికి నివేదిక అందించే కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొత్తగూడెం మండలం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామవరం నందు పర్యటించి పలు ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమాచారం సేకరించారు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిసరాలు మరియు అభివృద్ధిపై ప్రజలకు ఇంకా ఎక్కువ ఆరోగ్య సేవలు అందేలాగా చర్యలు తీసుకోవాలని ఇంకా ఏమైనా వసతులు అవసరం ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, మాత శిశు ఆరోగ్య కార్యక్రమాలు, అసంక్రమణ వ్యాధుల నివారణ, ఎమర్జెన్సీ మందుల నిర్వహణ, లేబోరేటరీ నిర్వహణ, గర్భిణీ స్త్రీలు వారి ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక కార్యక్రమాల నిర్వహణ, మొదలగు అంశాలపై సమాచార సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి ఆర్ రాము , పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాకేష్ శంకరమ్మ నర్సింగ్ ఆఫీసర్ , శ్రీనివాస్ పబ్లిక్ హెల్త్ మేనేజర్ , దిలీప్ ఫార్మసిస్ట్ , ల్యాబ్ టెక్నీషియన్ ,సిబ్బంది పాల్గొన్నారు



# ఉస్మానియా జనరల్ ఆసుపత్రి కొత్త భవనం శంకుస్థాపన ఒక చారిత్రాత్మక ఘట్టం

**మాజీ అఫిషియల్ స్పోక్స్ పర్సన్ టీ.జూడ డా.యం.రాజీవ్,ఎం.డి. పల్మనాలజీ (ఉస్మానియా) ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-**

ఎన్నో ఏళ్లుగా ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణం వివిధ కారణాలు రాజకీయ అంశాల కారణంగా పెండింగ్‌లో ఉంది. అయితే, ప్రజల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యమైనది కాదనే లక్ష్యంతో, అనేక సమస్యలు ఎదురైనా దృఢ నిశ్చయంతో కొత్త భవనం నిర్మాణం ప్రారంభించటం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని మాజీ అఫిషియల్ స్పోక్స్ పర్సన్ టీ.జూడ డా.యం.రాజీవ్,ఎం.డి.పల్మనాలజీ (ఉస్మానియా) అన్నారు. దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఉస్మానియా మెడికల్ కాలేజీలో వైద్య విద్య అభ్యసించాలని ఎంతో మంది డాక్టర్లు కోరుకుంటారు. అదే స్థాయిలో, ఈ కాలేజీకి అనుబంధంగా ఉన్న ఆసుపత్రిని అత్యాధునికంగా రూపుదిద్దుకోవడం ద్వారా ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రతిష్ఠ మరింత పెరిగి, తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందనుంది.ఉస్మానియా పూర్వ విద్యార్థిగా, గతంలో జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్‌లో సభ్యుడిగా అందరిని కలుపుకుని ఉస్మానియా కొత్త భవన నిర్మాణం కోసం పోరాడిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఆ పోరాట ఫలితంగా, పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కొత్త భవనాన్ని నిర్మించనుండటంతో హర్షం వ్యక్తం చేశారు. దీనికి కృషి చేసిన ప్రభుత్వానికి, ముఖ్యంగా ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజా నరసింహకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రఖ్యాతమైన ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న ఆసుపత్రి ప్రపంచ స్థాయికి తగిన విధంగా, అన్ని సౌకర్యాలతో, అత్యాధునిక పరికరాలతో అందుబాటులోకి రావాలని ఆశిస్తున్నాను. ఈ కొత్త భవనం కోసం గతంలో నేను చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు అది సాకారం అవుతుండటం గర్వంగా, ఆనందంగా ఉందన్నారు.




# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఐ డిమాండ్

ప్రజా గొంతుక/ కేసముద్రం/ జనవరి/ 31




అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, లేకుంటే భూపోరాటాలు తప్పవని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధర్మన్న భవన్ (%జూ×%) లో సిపిఐ మండల సమితి సమావేశం నాగర బోయిన కోటయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజవాదులను తరిమికొట్టడంలో సిపిఐ కీలక పాత్ర నిర్వహించింది అన్నారు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి బుక్తి విముక్తి నినాదంతో సిపిఐ సిపిఐ పోరాటాల నిర్వహించి 4,500 మంది త్యాగ ఫలితంతో నిజాం పాలన నుంచి విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమి పంచి 3000 గ్రామాలను చేసిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలతో పాటు,భూ పోరాటాలు చేసి పేదలకు భూమి పంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మందభాస్కర్, పాండురంగ చారి, చింతకుంట్ల వెంకన్న,వీరవెల్లి రవి , ఎస్ కే ఇమామ్ పూజారి చొప్పరి వెంకటయ్య గుండెల కొమరయ్య మంగి సురేష్ జూకంటి రవి, రాజబోయిన శీను మండ శీను గుండెల కొమరయ్య మంగి సురేష భూక్య దేవేందర్ తదితరుల

# నాలుగు లేబర్ కోడ్లలను తక్షణమే ఉపసంహరించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎం సిపిఐ వరంగల్ కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం సాగర్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్ ఏఐ సిటియు రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎంతో పోరాటం చేసి ప్రాణ త్యాగాలు అర్పించి కార్మిక హక్కులను సాధించుకుంటే ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పెట్టుబడిదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చి యావత్ కార్మిక వర్గాన్ని పొట్టల మీద కొట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగిస్తుందన్నారు.ఈ పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకొని కార్మికులకు అనుకూలంగా బడ్జెట్ను కేటాయించాలని అన్నారు లేనిచో ఫిబ్రవరి 5న పెద్ద ఎత్తున కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం వరంగల్ జిల్లాలో నిరసన కార్యక్రమాలు ఆందోళనను ఉధృతం చేస్తామని అన్నారు.కార్మిక వర్గం నిరసన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంకటి శ్యాము సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉడ్ బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్రానికి బంగారు వెండి రజత పతకాలు







**ప్రజా గొంతుక న్యూస్,/చౌటుప్పల్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అవుట్ డోర్ స్టేడియం లో తేదీ.28-0-2025 నుండి తేదీ.29-01-2025 వరకు జరిగిన 2వ సౌత్ జోన్ సబ్ జూనియర్ , జూనియర్ , మరియు సీనియర్ ఉడ్ - బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొన్న క్రీడాకారులు సీనియర్ సింగిల్ బాలుర- విభాగంలో ఎస్. ఫణి కుమార్ ఫైనల్ లో తమిళనాడు రాష్ట్రం జట్టు వి / ఎస్ తెలంగాణ రాష్ట్ర%శ్% జట్లు హోరా -హోరీగా పోరాడి తెలంగాణ రాష్ట్రం జట్టు రెండవ స్థానం వెండి - పతకాన్ని కైవసం చేసుకుంది. మరో సీనియర్ సింగిల్ బాలుర -విభాగంలో బి. అవినాష్ సెమీ ఫైనల్లో పాండిచ్చేరి రాష్ట్రం జట్టు వి / ఎస్ తెలంగాణ రాష్ట్రం జట్టు పోరాడి మూడవ స్థానం, రజత పతాకాన్ని సాధించింది. అలాగే సబ్- జూనియర్ బాలుర గ్రూప్ విభాగంలో జే. విష్ణు, ఆర్. జశ్వంత్, బి.శశివర్ధన్, పి విగ్నేష్ కుమార్,లు ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జట్టు వి / ఎస్ తెలంగాణ రాష్ట్ర జట్లు హోరా హోరీగా, పోరాడి తెలంగాణ రాష్ట్ర జట్టు మొదటి స్థానం, బంగారు పతాకాన్ని సాధించింది. అలాగే జూనియర్ - గ్రూప్ బాలుర - విభాగంలో ఏ. కార్తీక్, పి. తానేష్, డి. విజయ్ కుమార్, లు ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు వి /ఎస్ తెలంగాణ రాష్ట్ర జట్లు తలపడగ తెలంగాణ రాష్ట్ర జట్టు రెండవ స్థానం,వెండి - పతకాన్ని కైవసం చేసుకుంది. 2వ సౌత్ జోన్ ఉడ్ -బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో తెలంగాణ రాష్ట్రనికి బంగారు, వెండి రజత, పతాకాలను సాధించిన తెలంగాణ రాష్ట్ర జట్ల క్రీడాకారులను , ఉడ్ - బాల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కె. ఆదర్శ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉడ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి.ఎం.డి. రహమత్ క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్. ఫణి గారు,బి. నవీన్, బి.అవినాష్,తదితరులు పాల్గొన్నారు.

# టి వై పి ఎస్ నెన్నెల మండల అధ్యక్షునిగా ఉండాడి అశోక్

నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా ఫిబ్రవరి 1



నెన్నెల మండల కేంద్రంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య హాజరైనారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగ ఎన్నిక చేసి నియమక పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య మాట్లాడుతూ ఎరుకల కులస్తులు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశలో కృషి చేయాలన్నారు.ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ఎరుకల కులస్తులందరికి అందజేయాలని కోరారు. అనంతరం నెన్నెల మండల కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా ఉండాడి అశోక్,ఉపాధ్యక్షునిగా ఉండాడి రాకేష్ లతో పాటు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ఎరుకల జాతి చైతన్యం కోసం ఎరుకల ప్రజా సమితి నిర్మాణం కోసం, సమస్యల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. ఎరుకల మహిళా విభాగం బలోపేతం కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఉండాడి రవి,మహిళ నాయకురాలు జగన్నాధుల సత్యక్క, జగన్నాధుల శిరీష, జగన్నాధుల స్వప్న,నాయకులు ఉంద్రాల సంతోష్, జగన్నాధుల ప్రభుదేవ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధనౌక గద్దర్ అన్న జయంతి వేడుకలకు ఘనంగా నివాళులర్పించిన మాల సంఘం సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ ,31 జనవరి 2025



ఈరోజు చిలకనగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ ఆధ్వర్యంలో దివంగత ఉద్యమ కెరటం, మహా విప్లవ కవి, యుద్ధనౌక గద్దర్ అన్న గారి 77 వ జయంతి సందర్భంగా వారి కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది...ఈ సందర్భంగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ గారు మాట్లాడుతూ గద్దర్ గారి జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అంకితం చేయడం జరిగింది అని , తెలంగాణ ఉద్యమంలో అతని యొక్క ఆట ద్వారా పాట ద్వారా ప్రజలను చైతన్య పరిచి ముఖ్యంగా" పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమ... అనే పాట ద్వారా ఉద్యమానికి మరింత బలాన్ని చేకూర్చి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో డాక్టర్ జయశంకర్ సార్ తోటి కలిసి తెలంగాణ ఏర్పాటుకు ఎంతో కృషి చేసినారు అని అదేవిదంగా గద్దర్ అన్నకి ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ కూడా ఏ అవార్డు కూడా తీసుకోలేదు అందుకేనే ప్రజలు అతని ప్రజా యుద్ధ నౌకా అనే అవార్డు ద్వారా పిలుస్తారని ఆ గౌరవం ఒక్క గద్దర్ అన్నకు మాత్రమే దక్కుతుంది అని కొనియాడుతూ... అమరహే గద్దర్ అన్న...అమరహే గద్దర్ అన్న అని నినాదాలు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కొంద్ర రాములు, పడిగం రాంనర్సయ్య, దేవుళ్ళ పురుషోత్తం, కొంగరి రామచందర్, వజ్జల ఆంజనేయులు, కొంద్ర కనకరాజు, మామిడి పోచయ్య, సిటోల జయ కిషన్, కొండ నరేష్, అల్లూరి తామస్, మామిడి హరీష్ మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ ఉద్యోగుల ఉస్మానిర్బంద చర్యలు మానుకోవాలి.

మెదక్ జిల్లా సిఐటియు గౌరవ అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 31:




చండీగడ్ విద్యుత్ ఉద్యోగులపై ఎస్మా నిర్బంధ చర్యలు మానుకోవాలి, ప్రైవేటీకరణ ఆపాలి. టీజీ యూఏఈయు (సీఐటీయూ) గౌరవ అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి. మెదక్ విద్యుత్ ఎస్, ఈ కార్యాలయం ముందు తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ (సీఐటీయూ)యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ ప్లకార్డ్స్ తో నిరసన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చండీగఢ్ ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ ప్రవేటికరణకు వ్యతిరేకంగా గత 50 రోజులుగా విద్యుత్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వృద్ధులు, మహిళలు , పిల్లాపాపలనే తేడా లేకుండా సమ్మె చేస్తున్నారన్నారు.పలు గ్రామ కమిటీలు , సంక్షేమ సంఘాలు స్వతంత్ర మహిళా సంఘాలు, గురుద్వార్ కమిటీలు,రైతు, యువజన సంఘాల ప్రాతినిధ్యంతో ప్రైవేటీకరణ వ్యతిరేక వేదికను చండీగఢ్ ప్రజలు ఏర్పాటు చేశారు. అత్యధిక లాభాలను అర్జించే , సమర్థవంతమైన తక్కువ టారీఫ్ లు గల ఈ విద్యుత్ సంస్థ ను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. నిరసనలు చేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు వినడానికి బదులుగా వారి పై ఏస్మాను ప్రభుత్వం ప్రయోగించిందని పైగా యూనియన్ నేతల పై ఫైర్ లు నమోదు చేశారని విమర్శించారు. ఇంకా చివరి ప్రయత్నంగా ఉద్యోగులు కూడా సమ్మె నోటీస్ ఇవ్వాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఎస్మాను విరమించి, ఉద్యోగులపై చేపడుతున్న అణచివేత చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్( సీఐటీయూ) చండీగఢ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వెంటనే ఉద్యోగులు, వినియోగదారులతో చర్చలు జరపాలని కోరారు ఈ కార్యక్రమంలో %ం+ఖజుజుఖ(జ×ఖ%) యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం నరసింహులు, గుడల రవీంద్ర ప్రసాద్. అడ్వైజర్ స్వామి ,జీవన్, భానుప్రసాద్,సురేష్ కుమార్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
శనివారం01 ఫిబ్రవరి 2025

# మతసామరస్యానికి ప్రతిక టేక్మాల్ శాహెదల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు.

## ఈనెల2వతేదీన ప్రారంభం!4వతేదీనముగింపు.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది టేక్మాల్)





విశ్వమే తన కుటుంబం...ప్రేమనే మతం...మానవత్వనికి దైవత్వనికి అను సందానమే భక్తి" అనే నానుడిని చాటుతూ...చిన్న, పెద్ద ,తారతమ్యం లేకుండా అన్ని మతాల వారిని ఒక్క చోటకు చేర్చి...భగవంతుని దృష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటి చెప్పే ఫీర్ షాహ్ మహమ్మద్ మారుఫ్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ (ర.అలై) 197 సంవత్సరం ఉర్సు ఉత్సవాలు (శాబాన్3,4,5,)నెల ఫిబ్రవరి,2,3,4 వ తేదీన టేక్మాల్ దర్గా ఆశ్రమంలో జరగనున్నాయి. ప్రతి సంవత్సరం ఉత్సవాలు జరపటం అనవాయితిగా వస్తుంది. ప్రతి సంవత్సరం శాబాన్ నెలల్లో శాహెదల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు అత్యంత వైభవంగా, సంప్రదాయకంగా జరుగుతాయి. శాహెదల్లా ఖాద్రీ (ర.అలై )యొక్క వంశ పరంపర పన్నేండు శకంలో హజ్రత్ బాబా ఫరీద్ మసూవుద్ గంజె శకర్ (ర.అలై)తో కలుస్తుంది. వీరు ఫారోఖీ హజ్రత్ ఫారొఖై ఆజమ్ రజి అల్లా షతరలా "అన్హు"వంశంకు చెందిన వారని చరిత్ర ఉంది. ఫీర్ శాహెదల్లా ఖాద్రీ (ర.అలై)(దైవస్వరూపులు) గారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ యందు హజ్రత్ మహ్మద్ రజా ఫారోఖీ (అలియాస్)రజామియా గృహంలో 1175.హీజ్రీలో దివ్య జ్యోతిగా వెలుగొందారు.వీరి తాత గారు హజ్రత్ షేక్ మహ్మద్ హమీద్ అలియాస్ కరీముల్లా త:హజ్రత్ షేక్ ఫత ఉల్లా (ర.అలై )పాక్ పటాన్ నుండి కర్నూల్ కు వలస వచ్చి కర్నూలు ను తమ చిరకాల నివాసంగా ఏర్పాటు చేసుకున్నారు. 1200 హిజ్రీలొ విరి అధ్యాత్మిక గురువు గారైన హజ్రత్ మగ్ధుమ్ మోహి ద్దిన్ అలియాస్ సయ్యాదామియా( ర.అలై)విరికి ఖాద్రియా, చిష్తియా,అందు శిష్యను గ్రహన్ని ప్రసాదించారు. హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ గారు నలభై ఏళ్ల వయస్సులో కర్నూల్ నుండి హైదరాబాద్ వచ్చినట్టు చరిత్ర.1249 హీజ్రీలొ టేక్మాల్ లో తమ పవిత్ర ఆత్మ పరమాత్ముని యందు లీనమైనారు.శాహెదల్లా ఖాద్రీ టేక్మాల్ కు నాలుగు సార్లు వచ్చారు అనిచరిత్ర చెబుతోంది.ఒక్క మారు 1243 హిజ్రీలొ హజ్రత్ సాహేబ్ హుస్సెన్ గారి కుమారుని మరణా వార్త విని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ పర్చడానికి వచ్చారుఅని,1245 హిజ్రి లొ మరొ మారు వచ్చి వారం రోజుల పాటు టేక్మాల్ లొ ఉన్నారు.1248 హిజ్రిలో సాహేబ్ హుస్సేన్ గారికి "పుత్రబాగ్యం" కలిగిందని మూడవ మారు టేక్మాల్ కు వచ్చారు. ఆ సమయంలో నే "టేక్మాల్ " స్థిరనివాసం ఏర్పాటు చేసుకొమ్మని ఆయన శిష్యులు వేడుకొన్నారు.1249 హిజ్రీ శాబాన్ నెల రెండవ తేదీన శనివారం ఉదయం వీరి ప్రియ శిష్యులైన సాహేబ్ హుస్సేన్ గారిని తన చెంతకు చెర్చుకొని అప్పుడు శాహెదల్లా ఖాద్రీ గారు అధ్యాత్మిక పుస్తకాలు, అందించిన తర్వాత అందరు భోజనాలు చేశారా?నాయనా? నా సమాధి పూర్తయ్యిందా? అని ప్రశ్నించారు?! శిష్యులనుండి సమాధానం అందుకున్న కొద్ది సమయంలోనే అనూహ్యమైన శక్తి, తప శక్తి, బాహ్యమైంది. "అల్లాహూ అనే దివ్య శబ్దంతొ" ఆ ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. ఆ ప్రాంతం అంతా సుగంధ భరితమై దివ్య క్రాంతమైంది. పలు మహిమల ఫలితంగా శాబాన్ నెల రెండవ తేది1249 హీజ్రీ (కీర్తి శకం) 1834 సంవత్సరంన అధ్యాత్మిక బొధనలు, అల్లహూ మహిమలు చూపిన తర్వాత తమ పంచ ప్రాణాలు వదిలిపెట్టి ఐక్యం అయ్యారు. శరీరం నుండి ప్రాణాలు కోల్పోయిన దివ్య శక్తులు మాత్రం వేరుకావన్న సత్యాన్ని నిరూపించారు. అప్పుటి నుండి ప్రతి సంవత్సరం ఫీర్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ గారి ఉర్సు 3వ మరియు 4 వ శాబాను హిజ్రీ నాడు ఉత్సవాలు టేక్మాల్ ఆశ్రమంలో జరుగుతాయి.3వ శాబాన్ రోజున సందల్, 4,వ శాబాన్ రోజున దీపారాధన, ఖవ్వాలి, 3వ రోజున కార్యక్రమాల వితరణ కార్యక్రమాలు చేపడుతారు.ఉర్సు ఉత్సవాల కోసం శాహెదల్లా దర్గ రంగురంగుల ఆలంకణతో,కన్నూలు మీర్ మీట్లు గొలిపే వివిధ విద్యుత్ దీపాలంకరణ కాంతులతొ ముస్తాబు అయింది. ఈ ఉర్సు ఉత్సవాలను కుల మతాలకతితంగా అందరు సంఘటితంగా భక్తి శ్రద్దలతో జరుపుకొవడం విశేషం.ఇక్కడ ఉన్న గురువులసమాధులు ముస్లిలవైన్నప్పటికి, "సూఫీయిజాన్ని" చాటే ఈ దర్గా ఉత్సవాలకు అన్ని మతాలవారు పాల్గొంటారు. మానవులందరి "దేవుడు ఒక్కడే" అని చాటి చెప్పిన శాహెదల్లా ఖాద్రీ సర్వ మత,సమ్మతం...మత సామరస్యనికి ప్రతికగా నిలుస్తాయి అనడానికి ఈ ఉత్సవాలు అద్దం పడుతొంది. మనిషి మనిషికి అడ్డ గొడలుగా ఏర్పడిన కుల వ్యవస్థ, మత జాడ్యంలొ మునిగి నైతిక విలువలు అధ్యాత్మిక చింతనకు దగ్గరై...హింసకు దూరమై సర్వమత సామరస్యం, ప్రేమ తత్వం,దైవత్వనికి సుమార్గం నిజమైన మాన వత్వం,తనను తాను తెలుసుకొనే మార్గాన్వేషణ తెలు స్తుందని ప్రతితి. విశ్వమే...కుటుంబం...ప్రేమే...మతం...మానవత్వనికి...దైవత్వనికి...అను సందానమే "భక్తి" అనే నానుడిని చాటూతూ అన్ని మతాల వారిని ఒక్క చోటకు చేర్చి దేవుని దృష్టిలో మానవులు అందరూ సమానమే చాటే ఉర్సు ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చక చక జరుగుతున్నాయి. శాహెదల్లా ఖాద్రీ ప్రజల దృష్టిలో ఆరాధ్యదైవంగా నిలిచారు.ఇక్కడ హిందు, ముస్లింలు, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ సమైక్యంగా పార్థనలు చేస్తారు.ఖురాన్, అధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రబోధనలు ప్రవహిస్తాయి. పేదలు,ధనికులు,విభిన్న జాతులవారు,అందరూ అదరించబడుతారు.ఈ ఆశ్రమంలో పార్థనలు చేయడం వల్ల కోరిన కొరిక్కలు నెరవెరుతాయని ప్రజలు, భక్తుల ప్రగాఢ విశ్వాసం. తమ తమ మొక్కులు మెక్కిన భక్తులు, కోరికలు నెరవేరిన భక్త జనులు బీదలకు దాన దర్మాలు (నియాజు)చేస్తారు. మానసికంగా గాయ పడ్డా దీన జనులకు ఈ ఆశ్రమంలో అధ్యాత్మిక ప్రబోధనలతో మనశాంతి కలుగుతొంది. ఉర్సు ఉత్సవాలు టేక్మాల్ దర్గా ఫీఠదిపతి హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేన్ ఖాద్రి ఆధ్వర్యంలో జరుగుతాయి. ఉర్సు ఉత్సవాలు ఈ నెల ,2,3,4తేదీల్లో జరగనున్నట్టు ఫీఠదిపతి తెలిపారు. ఉర్సు ఉత్సవాలు ప్రారంభ సూచకంగా మొదటి రోజున 2వ తేదిన ఆదివారం వారం నాడు టేక్మాల్ పట్టణంలోని క్రింది వాడ (గల్లీ) నుండి గ్రంథం ఊరేగింపు తిస్తారు.3వ తేదిన హమ్ దావత్, ఖవ్వాలి,నాతే మైఫీల్, ధార్మిక, ప్రవచనాలు, నాతే మూశాయిరా,4వ తేదిన వితరణ కార్యక్రమం ఉంటుందని ఖాద్రి తెలిపారు.శాహెదల్లా ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాల కోసం కర్ణాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, గుల్బర్గా, బీదర్, ప్రాంతాలతో పాటు, విదేశాలనుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వసతులు,ఉచిత భోజనం,మంచి నీళ్ల సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు ఉర్సు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయ వంతం చేయాలని నూరుల్లా హుస్సేని ఖాద్రీ కొరారు.టేక్మాల్ శాహెదల్లా ఖాద్రీ ఉర్సు ఉస్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలి!!దేశ వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంతరించుకున్న టేక్మాల్ శాహెదల్లా ఖాద్రీ ఉర్సు ఉస్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ షేక్ మజ్జార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను కొరారు .ఈ మేరకు తాము రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ గారి దృష్టికి తిసుకెళుతున్నట్టు షేక్ మజ్జార్ తెలిపారు. టేక్మాల్ పీర్ శాహేదల్లా ఉర్సు ఉస్సవాలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించాలని ఈ మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మజ్జార్ తెలిపారు.

# రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి నీది కాదు డాక్టర్ రాజా రమేష్ ముందు నీ స్థాయి ఏంటో తెలుసుకో

## రామకృష్ణాపూర్ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్







రామకృష్ణాపూర్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ తేదీ గురువారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు రాజా రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిచారు. అసెంబ్లీ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఆశించి అది రాని పక్షంలో భంగపాటుకు గురై బిఆర్ఎస్ లో చేరి వ్యక్తిగతంగా, కావల్సుకొని కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి ఎమ్మెల్యేలపై నిందలు వేయడం సిగ్గుచేటని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన 14 నెలల్లో చెన్నూరు నియోజవర్గానికి సుమారు 800 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.100కోట్ల తో జోడు వాగుల వంతెన శాంక్షన్, 10 సంవత్సరాల క్రితం క్యాతనపల్లి ఫ్లైఓవర్ శాంక్షన్ చేయించి వివేక్ ఎమ్మెల్యేగా వచ్చినప్పటి నుంచి సుమారు 18 కోట్లు చెల్లించి ఫ్లైఓవర్ పనుల్లో పురోగతిని సాధించి చివరి దశ చేరుకున్నదని, చెన్నూర్ నియోజకవర్గంలోని ఇంటర్నల్ రోడ్స్, డ్రైనేజ్ కాలువలు, సీసీ రోడ్లు, మహిళాల కోసం డ్వాక్రా నిధులు, విద్యార్థుల కోసం 240 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ పనులకు నిధులు విడుదల చేయించారు. ఇవన్నీ అభివృద్ధి పనులు రాజా రమేష్ మీ కళ్ళకు కనబడట్లేదా అని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టు మేమే అనికట్టించినం అని చెప్పే బి ఆర్ ఎస్ నాయకులు ఈరోజు లక్ష ఇరవై వేల కోట్లతో కట్టిన ప్రాజెక్ట్ కుంగిపోవటంతో చుక్క నీళ్లు లేవు. విద్యార్థులకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు గత ప్రభుత్వం గత సంవత్సరకాలంలో 55వేల ఉద్యోగాలు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ, ఇక రెండు లక్షల రూపాయల రుణమాఫీ దేశంలో ఏ ఒక్క రాష్ట్రం ఇంతవరకు అమలు పరిచలేదని, అలాగా ఏక కాలంలో అమలు చేసిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి లక్ష డెబ్బై ఎనిమిది వేల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువస్తే కడుపు మంటతో ఆయనను అవమానవిస్తున్నారని,రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపించటం లో రేవంత్ తన మార్క్ ను చూపిస్తున్నారని అందుకే కనీసం కార్యకర్త స్థాయికి కూడా పనికిరాని రాజ రమేష్ ఈరోజు ముఖ్యమంత్రి పైన వ్యక్తిగత దూషణలకు దిగితే సహించేది లేదని, ఈ నియోజకవర్గం నుంచి తన్ని తరిమి చేయాల్సి వస్తుందని ఖబర్దార్ రాజ రమేష్ ఖబర్దార్ అని హెచ్చరించారు.జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి కానీ రాజా రమేష్ ని స్థాయి ఏంటో ముందు తెలుసుకో అని హెచ్చరించారు. ఒక జాతీయ నాయకుడుపై విమర్శలు గుప్పించటం ముమ్మాటికీ తప్పే అని తీవ్రంగా కండించారు. రాజా రమేష్ దళితులకు గత ప్రభుత్వం ఏం చేసిందో ఒక్కసారి నువ్వే ఆలోచించుకొ అని అన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుపేద దళితులకు కాకుండా టిఆర్ఎస్ కార్యకర్తలకు దళిత బంధు ఇచ్చినపుడు ఇదే రాజ రమేష్ ఎక్కడున్నాడని ప్రశ్నించారు. కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, కూలీలకు ఆత్మీయ భరోసా ఇటువంటి ఏ స్కీం ని కూడా గత పది సంవత్సరాలలో కేసీఆర్ అమలు చేయలేకపోయాడని తెలిపారు.ఇవ్వాళా రాజా రమేష్ ఒక డాక్టర్ గా పని చేసావు నీ వేషధారణ అటు డాక్టర్ లాగా ఉండదు ఇటు రాజకీయ నాయకుడిలాగా ఉండదు, అలాంటి వాడివి నీవు ముఖ్యమంత్రి వేషధారణ మీద కామెంట్ చేయడం ముమ్మాటికి సమంజసం కాదు. నువ్వు ఇకనైనా నీ యొక్క ప్రవర్తన తీరును, మాట తీరును మార్చుకోకపోతే ముమ్మాటికి నీన్ను చెన్నూర్ నియోజకవర్గంలో తిరగనివ్వము అని హెచ్చరించారు. పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్ జాతీయ నాయకులు కాంగ్రెస్ ఎంపీ అయిన రాహుల్ గాంధీ వ్యక్తిత్వాన్ని వారసత్వాన్ని కించపరుస్తూ వారి యొక్క డిఎన్ఏ మహాత్మ గాంధీ డీఎన్ఏ ల గురించి అసభ్యంగా కించపరిచే వ్యాఖ్యలు చేశారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై ప్రతిసారి మీడియా ముందు ఇష్టానుసారంగా దొంగ, అసమర్థుడు,నీచమైన ముఖ్యమంత్రి, హిట్లర్ పాలన, రాక్షస పాలన, కామన్ సెన్స్ లేదని యదేచ్ఛగా ముఖ్యమంత్రి పై అవమానకార రీతిలో మాట్లాడిన రాజా రమేష్ వాక్యలు ముమ్మాటికీ ఆమోదయోగ్యమైనవి కాదు. ఆయన మాటలు సమాజానికి ఆమోదకర రీతిలో లేకుండా కేవలం అధికార కాంగ్రెస్ పార్టీని నిందించడం, ముఖ్యమంత్రిని అవమానపరచడము కోసమే చెన్నూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను చేపడితే రాబోయే రోజుల్లో నువ్వు క్యాతనపల్లి పురవీధుల్లో తిరగవ్వమని, తస్మాత్ జాగ్రత అని హెచ్చరించారు ఈ మీడియా సమావేశంలో టిపిసిసి కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపీపి మహంకాళి శ్రీనివాస్, నీల%శీ% శ్రీనివాస్ గౌడ్, పలిగిరి కనకరాజు, మాజీ చైర్మన్ జంగం కళ,మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, బూడిగా శ్రీను,రామ్ సాయి,రామ కృష్ణ,బోనగిరి రవీందర్, కుర్మ సురేందర్, శ్రీను,రామస్వామి,పందిరి లింగయ్య, శివ, చంద్రయ్య, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తపించిన మహానుభావుడు గద్దర్.తోటమల్ల రమణమూర్తి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పేద ప్రజల అభ్యున్నతి కోసం,అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కొట్లాడిన మహానుభావుడు ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ అని జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి,జిల్లా కో- కన్వీనర్ ఏడెల్లి గణపతి, సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావు అన్నారు.ప్రజా యుద్ధనౌక,ప్రజా గాయకులు గద్దర్ 77వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్ ఆదేశాల మేరకు చర్ల మండల కమిటీ అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన మండల కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి,కో కన్వీనర్ ఏడెల్లి గణపతి ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావులతో కలిసి సమావేశంలో మాట్లాడుతూ గద్దర్ తన ఆటపాటలతో లక్షలాది మందిని మేల్కొల్పిన గొప్ప గాయకుడు అని ప్రశంసించారు.తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు.తెలంగాణ సాంస్కృతిక సమాజానికి ఆయన విశేషమైన సేవలు అందించారని అన్నారు.అణగారిన వర్గాల కోసం కొట్లాడిన మహానుభావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షులు బోళ్ల వినోద్, నాయకులు కారంపూడి సాల్మన్,తోట మల్ల కృష్ణారావు,మోతుక్కూరి ప్రభాకర్, కొంగూరు సత్యనారాయణ,తోటమల్ల వరప్రసాద్,తోటమల్ల రవికుమార్,కర్రీ సంతోష్,నిట్ట దివాకర్,పాముల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు రీ సర్వే చేయాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి జనవరి 31 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాలలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరిగాయని టి యు జెఎసి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారునిజమైన లబ్ధిదారులకు ఇండ్లు లిస్టులో పేర్లు రాలేదని ఇండ్లు ఉన్న వారి పేర్లే లిస్టులో రావడం పట్ల తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. అధికారులు సర్వే ఎలా చేశారని ఆయన అన్నారు వెంటనే మళ్ళీ రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారుల న్యాయం చేయాలని ఆయన అన్నారు

# బోనకల్ ట్రాక్టర్ ప్రమాద క్షేత్రగాత్రులను పరామర్శించిన వివిధ పార్టీలనాయకులు

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి /మంద అశోక్



జరిగిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క తీవ్ర విచారణ వ్యక్తం చేసారు. అలాగే జిల్లా గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జరిన ఘటనపై తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ బాధితు కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. జిల్లా వైద్య అధికారులకు ఫోన్లో సంప్రదించి వారికి నాణ్యమైన వైద్యం అందించాలని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బిపి నాయక్ సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ముత్తారం గిరి ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి ఇరుగు పుల్లారావు బిజెపి బోనకల్లు మండల అధ్యక్షురాలు తాలూరి మౌనిక బిజెపి బోనకల్ మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దొంత బోయిన సురేష్ తదితరులు బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కమల్ రాజు మాజీ ఎమ్మెల్యే కొండబాల మృతురాలి కుటుంబానికి 20 లక్షలు గాయపడ్డ వారి కుటుంబాలకు 10 లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోనకల్ సాగర్ కాల్వ సమీపంలో జరిగిన యాక్సిడెంట్ లో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెంది చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అన్నారు.మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ మృతిదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి,వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ప్రమాదంలో గాయపడ్డ క్షేత్రగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ చనిపోయిన కుటుంబానికి 20 లక్షలు మరియు గాయపడ్డ కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఎక్స్గ్రెషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా చనిపోయిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పంచాయతీ మున్సిపల్ ఎలక్షన్లో బిజెపి జెండా ఎగరవేయాలి

/ గంగిడి మనోహర్ రెడ్డి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యాక్షులు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండల మరియు మున్సిపల్ భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైనటువంటి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులకు కైరం కొండ అశోక్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యకర్తలు ఉద్దేశించి రేపు జరగబోయే టీచర్ ఎమ్మెల్సీ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటి ఆర్ గ్యారంటీలు అమలు కానీ విషయాలను కార్యకర్తలకు తెలియజేస్తూ ప్రతి ఒక్క కార్యకర్త గ్రామపంచాయతీలో మున్సిపల్ లో పోటీ చేసే విధంగా ఉండాలని ఎప్పుడూ ఎలక్షన్స్ వచ్చిన ప్రతి కార్యకర్త ముందుండి అభ్యర్థులను గెలిపించుకునే దాంట్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేసే విధంగా ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో దూడల భిక్షం గౌడ్ రమణ గోని శంకర్ పోలోజు శ్రీధర్ బాబు చినుకని మల్లేశం కంచర్ల గోవర్ధన్ రెడ్డి గుజ్జాల సురేందర్ రెడ్డి పాలకుర్ల జంగయ్య గౌడ్ ఉదుగు యాదయ్య గౌడ్ కాయితి రమేష్ గౌడ్ శగా చంద్రశేఖర్ రెడ్డి మనం ధనుంజయ తడక సురేఖ గోష్క నీరజ ఉబ్బు బుచ్చయ్య అమృత దశరథ కుర్రోడు రవీందర్ మునుగాల రాజశేఖర్ రెడ్డి దిండు భాస్కర్ పబ్బు వంశీ అల్మాస్ పేట గౌతమ్ రాపోలు సోమశేఖర్ అంజయ్య పి శ్రీనివాసరెడ్డి సృజన్ కుమార్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా

మున్సిపాలిటీల చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ లకు ఆత్మీయ సత్కారం.........

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం :జనవరి: 31



హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ లకు ఆత్మీయ సత్కారం.కేటిఆర్ చేతుల మీదుగా సత్కారం అందుకున్న హాలియా మున్సిపాలిటీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ జన్మదిన సందర్భంగా తెలంగాణ
# ఉద్యమకారుల ఫోరం ఘన నివాళులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా :జనవరి :31



తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి, గాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భంగా యాదమ్మ నగర్, ఖనిజిగూడ డైరీ ఫారం రోడ్ వద్ద ఉన్న గద్దర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మరియు లిప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు నేటి కార్యక్రమంలో. దయానంద్, జానకి రెడ్డి, గగన్ కుమార్, శివకుమార్ నేత, జగన్ యాదవ్, భాస్కర్, నరసింహా చారి, పుట్నాల కృష్ణ, రవి గౌడ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయాలి.పి.వై.ఎల్ - పి.ఓ.డబ్ల్యు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంహెచ్వో కార్యాలయాన్ని ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ,ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మాట్లాడుతూ.ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని,ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు.దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు.టెస్టుల పేరుతో,మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని,అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు.డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ ఖాళీగా ఉన్న డాక్టర్స్,నర్సులు,ల్యాబ్ టెక్నిషియన్స్ పోస్టులు భర్తీ చేయాలి హాస్పిటల్స్ లో అన్నిరకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి,జిల్లా హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి.ప్రాథమిక,ఏరియా హాస్పిటల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి.

# ప్రజా సంక్షేమం గాలికి వదిలి ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు.తడికల శివకుమార్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం అనేక అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని మరచిపోయిందని,సంక్షేమ పథకాలు అమలు చేయడం లో పూర్తి గా వైఫల్యం చెందిందని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు.చర్ల మండలం కేంద్ర లోని బిఎస్పీ మండల కార్యాలయం లో చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భాగంగా ఈ వ్యాఖ్య లు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చడం లో మీన మేషాలు లెక్కిస్తూ కాలయాపన చేసిందని.ఇప్పుడు ఎన్నికల కోడ్ వచ్చిందని మరింత కాలం గడుపుతుందని.ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారడానికి ఇదే కారణమని అన్నారు.ఈ విషయాలను ప్రజా క్షేత్రం లో తెలియజేసి,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని అన్నారు.ఈ కార్యక్రమం లో భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్,మండల నాయకురాలు పంబి కుమారి తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# భారీ ఆస్తి నష్టం... నందిపల్లి గ్రామంలో ఘటన

శుభ కార్యాలయంలో డెకరేషన్ చేసే సామాగ్రి గోదాంలో అగ్ని ప్రమాదం ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్స్ సిబ్బంది

ప్రజా గొంతుకప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందిపల్లి గ్రామ శివారులో ఘటన శుభకార్యాలలో డెకరేషన్ చేసే సామాగ్రి గోదాంలో అగ్ని ప్రమాదం భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీయడం జరిగింది ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ సిబ్బంది. సిఐ వెంకటేశ్వర్లు. మరియు మాజీ సర్పంచ్ కావలి.దశరథ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది మై హోమ్ సంబంధించిన స్థలంలో అద్దెకు తీసుకొని శుభకార్యాలలో డెకరేషన్ చేసే సామాగ్రిని అక్కడ ఉంచడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి సామాగ్రికి యజమాని అయినటువంటి ఆనంద్ సాయి అందుబాటులో లేకపోవడంతో జూబ్లీహిల్స్ లో ఉండే ఆఫీస్ నుండి సూపర్వైజర్ శీను ఇచ్చిన సమాచారం మేరకు చాలా ఆస్తి నష్టం జరిగినట్లు తెలియపరిచారు.. గోదాం కి పూర్తిగా ఫ్రీ కాస్ట్ వేయించడంతో అక్కడ సామాగ్రి ఉన్నట్లుగా ఎవరికి సమాచారం లేదు ఈ ఘటనకు ఇది కూడా కారణం ముఖ్యంగా రాత్రి వేళలో మాత్రమే సెక్యూరిటీని పెట్టడం జరిగింది ఉదయం సెక్యూరిటీ ఎవరు లేకపోవడంతో... యొక్క అగ్ని ప్రమాదం జరిగినట్లు సమాచారం... మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు దీనిపై విచారణ చేపట్టారు





# తెలుగు ఉపాధ్యాయిడి వినూత్న బోధన

రైతుల గాధనను బోధన రూపంలో తెలియజేస్తున్న గోరెంట్ల ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి31) సూర్యాపేట:

పాఠ్యాంశాల్లోని బోధనను ప్రత్యక్షంగా బోధిస్తే విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతుందని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ రుజువు చేస్తున్నారు. ఆయన ఆ పాఠశాలలో 8వ తరగతి లో కాపు బిడ్డ పాఠ్యాంశం ఆధారంగా ఆ పాఠశాల విద్యార్థులకు, రైతు వేషధారణలో నాగలి భుజంపై ధరించి, దేశానికి వెన్నెముకైన రైతన్న కన్నీటి గాధలను, శారీరక శ్రమను, పండించిన పంట గిట్టుబాటు ధర ప్రస్తుతం రైతుపడుతున్న కష్టాలను పాఠ్యాంశాన్ని ప్రత్యక్షంగా బోధిస్తూ పలువురిని ఆకట్టుకుంటున్నారు. విద్యార్థులకు ప్రత్యక్షంగా కళ్లగట్టినట్లు తెలియజేయడం ద్వారా పాఠాన్ని మర్చిపోకుండా గుర్తుంచుకుంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత నెలలో బోధనలో భాగంగా సీత ఇష్టాలను బుర్రకథ రూపంలో విద్యార్థులతో చెప్పించడం వలన గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్,డీఈఓ అశోక్ కుమార్, ఏ ఎం ఓ జనార్ధన్ లచే ప్రశంసలు పొందాడు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ గౌడ్ శ్రీకారం చుట్టడం వలన స్నేహితులు, ఉపాధ్యాయులు, అభినందిస్తున్నారు.

# ఉడ్ - బాల్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర జట్ల విజయ - ప్రభంజనాలు


వలిగొండ, జనవరి 31, ప్రజా గొంతుక ప్రతినిధి




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకర్నూలు జిల్లాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాఅవుట్ - డోర్ స్టేడియం లో తేదీ.28-01-2025 నుండి తేదీ.29-01-2025 వరకు జరిగిన 2వ సౌత్ జోన్ సబ్ - జూనియర్ , జూనియర్ , మరియు సీనియర్ ఉడ్ - బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో తెలంగాణరాష్ట్ర జట్టు తరపున పాల్గొన్న క్రీడాకారులు సీనియర్ సింగిల్ బారుల - విభాగంలో ఎస్. ఫణి కుమార్ ఫైనల్ లో తమిళనాడురాష్ట్రం జట్టు %ఎ/నా% తెలంగాణ రాష్ట్ర%శీ% జట్లు హోరా హోరీగా పోరాడి తెలంగాణ రాష్ట్రం జట్టు రెండవ స్థానం, వెండి - పతాకాన్ని కైవసం చేసుకుంది. మరో సీనియర్ సింగిల్ బాలుర - విభాగంలో బి. అవినాష్ సెమీ ఫైనల్లో పాండిచ్చేరి రాష్ట్రం జట్టు %ఎ/నా% తెలంగాణ రాష్ట్రం జట్టు పోరాడిమూడవ స్థానం, రజత - పతాకాన్ని సాధించింది. అలాగే సబ్- జూనియర్ బాలురు -గ్రూప్ విభాగంలో , జే. విష్ణు, ఆర్. జశ్వంత్, బి. శశివర్ధన్, పి విగ్నేష్ కుమార్, లు ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జట్టు %ఎ/నా% తెలంగాణ రాష్ట్ర జట్లు హోరా -హోరీగా,పోరాడి తెలంగాణ రాష్ట్ర జట్టు మొదటి స్థానం,బంగారు - పతాకాన్ని సాధించింది. అలాగే జూనియర్ - గ్రూప్ బాలుర - విభాగంలో ఏ. కార్తీక్, పి. తానేష్, డి. విజయ్ కుమార్, లు ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు %ఎ/నా% తెలంగాణ రాష్ట్ర జట్లు తలపడగ తెలంగాణరాష్ట్ర జట్టు రెండవ స్థానం,వెండి - పతకాన్ని కైవసం చేసుకుంది. 2వ సౌత్ జోన్ ఉడ్ - బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో తెలంగాణ రాష్ట్రనికి బంగారు, వెండి , రజత, పతాకాలను సాధించిన తెలంగాణ రాష్ట్ర జట్ల క్రీడాకారులను ,ఉడ్ - బాల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కె. ఆదర్శ్ , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉడ్ - బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి. ఎం.డి. రహమత్ , క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్. ఫణి ,బి. నవీన్, బి.అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక పెబ్బేరు:



పెబ్బేరు మున్సిపాలిటీ పెబ్బేరు గ్రామ దేవత శ్రీ చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా కొలువైన అమ్మవారిని నేడు వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో జాతర పరిసరాలు కలియ తిరుగుతూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హాస్పిటల్ నిర్లక్ష్యానికి నెల రోజుల్లో ఇద్దరు మృతి

హాస్పటల్ ముందు బంధువులు ఆందోళన
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల

పట్టణంలో శుక్రవారం గుండె సమస్య బాధతో గురువారం దండేపల్లి మండలం కన్నెపిల్ల గ్రామానికి చెందిన ముత్తె రాజేశ్వరి హాస్పిటల్ లో అడ్మిట్ అయినది వైద్యులు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి రెండు స్టంట్లు పడతాయని మృతురాలి బంధువులకి తెలియజేసినారు డబ్బులు కట్టుడు కొంత ఆలస్యమైనందుకు ఆస్పటల్ యజమాన్యం స్టంట్ వేయడం నిరాకరించినారు డబ్బులు కట్టినాకనే ట్రీట్మెంట్ మొదలవుతుందని మొండిగా సమాధానం చెప్పినారు అందువల్లనే రాజేశ్వరి మృతి చెందిందని ఇదే హాస్పటల్లో డిసెంబర్ నెలలో కూడా ఒకరు మృతి చెందిన విషయం తెలిసింది అయినా కూడా యజమాన్యం డబ్బుకు తప్ప ప్రాణానికి విలువ లేకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు మృతికి కారణమైన హాస్పటల్ లైసెన్సులు తక్షణమే రద్దు చేయాలని హాస్పిటల్ ముందు మృతురాలి బంధువులు ఆందోళనకు దిగినారు సమాచారం తెలుసుకున్న పోలీస్ లు ముందస్తు చర్యగా బందోబస్తు నిర్వహించినారు

# శంషాబాద్ వెంకటేశ్వర కాలనీలో నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నేడు నూతన గృహప్రవేశ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ ఊట్పల్లి ఉపసర్పంచ్ గడ్డమీది కృష్ణ కుమార్, కిరణ్ కుమార్, ఇతర స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, మరియు కాలనీవాసులు పాల్గొని గృహ యజమానులకు శు భాకాంక్షలు తెలియజేశారు.పరిశుభ్రతతో, సుఖసంతోషాలతో నూతన గృహంలో ఆనందంగా జీవించాలని అందరూ కోరుకున్నారు. సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.నూతన గృహ యజమానులకు శు భాభినందనలు!తెలియజేసారు.

# భువనగిరి సమావేశం లో పాల్గొన్న దేవలమ్మ నాగవరం ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



భువనగిరి లో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఈ సమావేశం లో చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్ దేవలమ్మ నాగవరం గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏసురి నర్సింహా బొమ్మ నర్సింహా వద్దేపల్లి బిక్షపతి చీమర్ల రాములు బొమ్మమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులను పట్టించుకోనిఅధికారులు

టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):

కాళీ మందిర్ హాస్టల్లో ఎస్సీ హాస్టల్ బిల్డింగ్ ఓనర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు ఖాళీ చేయాలని సూచించడం జరిగింది. విద్యార్థులు టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ కి ఫోన్లో సమాచారం ఇవ్వడంతోటి లక్ష్మి నివాస్ హాస్టల్ దగ్గరికి వెళ్లి బిల్డింగ్ ఓనర్ తో మాట్లాడితే ఓనర్ అద్దె రావట్లేదని అనేకసార్లు అధికారులకు సూచించిన పట్టించుకోవడంలేదని అందుకే నేను కాళీ చేయి చేస్తున్నానని ఎలక్ట్రికల్ బిల్లు రావడంలేదని అధికారులకు ఎంత అడిగినా పట్టించుకోవడంలేదని ఈరోజు హాస్టల్ కాళీ చేయాలని ఓనర్ విద్యార్థులతో మాట్లాడడం జరిగింది ఓనర్ తోటి లక్ష్మీనివాస్ మాట్లాడి గడువు ఇప్పించడం జరిగింది . ఈ సందర్భంగా డిడి కి కాల్ చేసి మాట్లాడితే డిడి వచ్చి మాట్లాడుతామని సూచించడం జరిగింది. విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయొద్దని ప్రభుత్వం ఇకనైనా పేద విద్యార్థుల పైన మమకారం చూపాలని విద్యార్థులకు చదువుకు దూరం చేసే కుట్రలో భాగమేనని టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ సూచించారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘు ముదిరాజ్ .ఏ సంపత్. సుధాకర్.టిఎస్ఎస్ఓ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ సేవలకు ఉన్నత పురస్కారం

డాక్టర్ నరసింహ కు ఘనసన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఉబ్బు నరసింహ కు నల్లగొండ జిల్లా స్థాయి ఉత్తమ వైద్య అధికారిగా అవార్డు దక్కింది.గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదగా ఉత్తమ వైద్య అధికారిగా అవార్డు అందుకున్నారు, వైద్యవృత్తిలో ఉంటూ సమాజ సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల ఆరోగ్యంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్న డాక్టర్ నరసింహ కు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ దేవేందర్, ఆరుట్ల లింగస్వామి, శాలువా తో పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోయ రాము, బోయ లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి,కత్తుల రవి,ఆరుట్ల నరేష్, ఊదరి నరసింహ,ఉదరి మహేష్,ఆరుట్ల నరేష్, బొడ్డు శ్రవణ్ కుమార్, ఉదరి శ్రీనివాస్,బోదుల లింగస్వామి,ఉదరి రాకేష్, ఆరుట్ల విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఉదయం సెక్యూరిటీని ఏర్పాటు చేయాలి కావలి దశరథ

భారీ ఆస్తి నష్టం... నందిపల్లి గ్రామంలో ఘటన ఘటనపై స్పందించిన మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ప్రజా గొంతుకప్రతినిధి, మహేశ్వరం (చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందిపల్లి గ్రామ శివారులో ఘటన శుభకార్యాలలో డెకరేషన్ చేసే సామాగ్రి గోదాంలో అగ్ని ప్రమాదం భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీయడం జరిగింది ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ సిబ్బంది. సిఐ వెంకటేశ్వర్లు. మరియు మాజీ సర్పంచ్ కావలి.దశరథ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ మాట్లాడుతూ..... రాత్రి వేళల్లోనే సెక్యూరిటీని పెట్టడం కాదు ఉదయం కూడా సెక్యూరిటీని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.మై హోమ్ సంబంధించిన స్థలంలో అద్దెకు తీసుకొని శుభకార్యాలలో డెకరేషన్ చేసే సామాగ్రిని అక్కడ ఉంచడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి సామాగ్రికి యజమాని అయినటువంటి ఆనంద్ సాయి అందుబాటులో లేకపోవడంతో జూబ్లీహిల్స్ లో ఉండే ఆఫీస్ నుండి సూపర్వైజర్ శీను ఇచ్చిన సమాచారం మేరకు చాలా ఆస్తి నష్టం జరిగినట్లు తెలియపరిచారు.. గోదాం కి పూర్తిగా ఫ్రీ కాస్ట్ వేయించడంతో అక్కడ సామాగ్రి ఉన్నట్లుగా ఎవరికి సమాచారం లేదు ఈ ఘటనకు ఇది కూడా కారణం ముఖ్యంగా రాత్రి వేళలో మాత్రమే సెక్యూరిటీని పెట్టడం జరిగింది ఉదయం సెక్యూరిటీ ఎవరు లేకపోవడంతో... యొక్క అగ్ని ప్రమాదం జరిగినట్లు సమాచారం... మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు దీనిపై విచారణ చేపట్టారు

ప్రజా గొంతుక
శనివారం01 ఫిబ్రవరి 2025

# రైతుల కోరిక మేరకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి సంతోషంతో రైతులు

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి



మేడపల్లి మరియు మామిండ్ల చెరువు ల అయకట్టు రైతులకు యాసింగి పంటకి నీళ్లు ఇవ్వాలని రైతులు నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి ని కోరగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులను వెంటనే రైతులకు నీళ్లు ఇవ్వాలని ఆదేశించగా వారం క్రితం పనులు ప్రారంభమై నేడు ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు నీరు విడుదల చేయడం చేశారు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు మరియు నల్లబెల్లి మండల నాయకులు గ్రామ నాయకులు మెగా ఇంజనీర్లు ఆదినారాయణ శివకుమార్ ఆయకట్టు గ్రామాల రైతులు పాల్గొన్నారు,

# వరంగల్ బీసీ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి!

మంచిర్యాలలో కరపత్రాల పంపిణీ చేసిన బీసీ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల



పట్టణంలో శుక్రవారం ఫిబ్రవరి రెండున వరంగల్ నగరంలో జరగనున్న బీసీ యుద్ధభేరి సభను మంచిర్యాల జిల్లా బీసీ బిడ్డలందరూ విజయవంతం చేయాలని బీసీ ఐక్యవేదిక నాయకులు కరపత్రాల పంపిణీ చేపట్టారు. బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య ప్రసంగిస్తూ ఆదివారం రోజున వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బీసీ యుద్ధభేరి సభ ద్వారా బీసీల హక్కుల పత్రాన్ని బీసీ నాయకులు ఆవిష్కరించనున్నారని తెలిపారు. భారతదేశ జనాభాలో మెజార్టీ వర్గంగా ఉన్న బీసీల హక్కులని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జాతీయస్థాయి కులగణన చేపట్టాలనే బీసీల డిమాండును నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇకనైనా ఒప్పుకోవాలని కోరారు. మహాత్మ పూలే చూపిన బాటలో తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించి పోరాడడానికి బీసీ వర్గాలుఅఇక సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీల రిజర్వేషన్లు కేటాయించాకనే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందుకు పోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్యవేదిక జిల్లా కమిటీ సభ్యులు చలమల్ల అంజయ్య, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మోతే రామదాసు, సీనియర్ న్యాయవాది పేరం రాజయ్య, బీసీ నాయకులు మొగిళి తిరుపతి, వద్దే రాజమౌళి, రవూఫ్ పాల్గొన్నారు

# ప్రతి ఎకరాకు 30 వేలు బాకీ పడ్డ ప్రభుత్వం టకి టకీ మనీ రైతుల ఖాతాల్లోవేస్తామన్న రైతు భరోసా ముఖ్యమంత్రి మాట ఏమైంది

మహమ్మదాబాద్ జనవరి 31 ప్రజా గొంతుక న్యూస్




మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్ మండలం26 జనవరి 12 గంటల రాత్రి దాటితే మీ ఫోన్ లోకి టకీ టకీ అని రైతు భరోసా డబ్బులు వస్తాయని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటకే విలువ లేకపోయిందని బిజెపి పార్టీ మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు మూస నరసింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురువ కృష్ణ అన్నారు.తెలంగాణా ప్రభుత్వం ఇస్తాం అన్న రైతు బరోసా ఏకరకు ?15.వేలు ఇప్పటి వరకు రెండు సిజన్లకు కలిపి ప్రతి ఎకరాకు 30 వేల వరకు రైతులకు బాకీ పడ్డారని వాటన్నింటినీ కూడా రైతులకు వారి ఖాతాల్లో వెంటనే వేయాలని మండలానికి గ్రామానికి ఏసి వేసాము అని గొప్పలు చెప్పుకోవడం కాదు ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఎగ్గొట్టిన వర్షాకాలంతోపాటు యాసంగి రెండు కలిపి రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే పూర్తిగా ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేవిధంగా చూడాలని దేశానికి అన్నం పెట్టే రైతులను మోసం చేశారని మహమ్మదాబాద్ తాసిల్దార్ తిరుపతయ్యకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ.ఈశ్వర్.నవీన్.అనిల్.దీపక్ నాయక్.తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ప్రజా గొంతుక జనవరి 31 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ






విద్యార్థుల వ్యక్తిగత మరియు సామాజిక జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. నేడు దేవరకొండ మండలం కొమ్మేపల్లి గిరిజన గురుకుల పాతశాల ప్రధానోపాధ్యాయులు ఏకుల రఘుపతి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, సుమారు ముప్పై నాలుగు సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవను అభినందించారు. అనంతరం వారికి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత ఎదుగుదల, అదేవిధంగా జీవితంలో ఉన్నతమైన నిర్ణయాలు తీసుకోవడంలో గొప్పగా మార్గనిర్దేశం చేస్తారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, విలువలు, పనితీరుతో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకోవడంలో ప్రేరేపిస్తాయని గుర్తు చేశారు. ఒక మంచి ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకుంటాడని, జీవితాంతం విద్యకు విలువ ఇవ్వడానికి విద్యార్థులకు ఒక ఉదాహరణగా నిలుస్తాడని అన్నారు.గొప్ప ఉపాధ్యాయుడు కేవలం సబ్జెక్టులను బోధించడమే కాదు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో ప్రధానపాత్ర పోషిస్తాడని అన్నారు.ఈ కార్యక్రమంలో.. గురుకుల ఆర్.సి.ఓ. బలరాం నాయక్, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ షిరాజ్ ఖాన్, టీపీసీసీ సభ్యులు దూదిపాల వేణుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, పాఠశా ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):

శుక్రవారం నడికూడ మండలం చౌటుప్పర్తి గ్రామంలో శ్రీ అభయ వీరాంజనేయ స్వామి విగ్రహ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేస్తున్న సూర్యనారాయణ కు శాలువా తో సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి మెమంటో అందజేసిన టీజేఏ జిల్లా కమిటీ

రిటైర్మెంట్ అనేది వర్కింగ్ ప్రొఫెషనల్ జీవితంలో ఒక ప్రధాన అంశం తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేటజిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల అదనపు గిర్దావర్ పోటు సూర్య నారాయణ- జ్యోతి పదవీ విరమణ సందర్భంగా తహశీల్దార్ నాగార్జున రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా,సభ్యులు కొల్లుజు నాగేంద్ర చారి, కొత్తపల్లి మధుసూదన్, భీమపంగు వెంకటేశ్వర్లు, నందిగామ నాగేంద్ర కుమార్, షేక్ నవాబ్ జాని లతో కలిసి పాల్గొని పోటు సూర్య నారాయణ-జ్యోతి దంపతులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి మెమంటో అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సైదా మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది వర్కింగ్ ప్రొఫెషనల్ జీవితంలో ఒక ప్రధాన అంశమని పదవీ విరమణ చేసే వ్యక్తికి సంతోషకరమైన మరియు విచారకరమైన మిశ్రమ భావాల క్షణాలు రెండూ కండ్ల ముందు మెరుస్తాయన్నారు. వృత్తి పరమైన జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనం పొంది తన కోసం సమయాన్ని కేటాయించే సమయమే రిటైర్మెంట్ అని అన్నారు. పోటు సూర్యనారాయణ గత 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎక్కువ కాలం హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ గా జీవితం మొదలుపెట్టి రిటైర్మెంట్ సమయంలో మండల అదనపు గిర్ధవర్ గా తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్దతో పనిచేస్తూ తన పనితో పని పాటు అందరు పనిని తన పనిగా భావించి పని చేసే వారిని తోటి సిబ్బందితోనూ ప్రజలతోనూ స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారని సూర్య నారాయణ జీవితం తెరిచిన పుస్తకము అని సేవలను కొనియాడారు.



# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పస్తం బిక్షపతిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

37 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు పస్తం బిక్షపతి చిన్న ఇన్ఫెక్షన్తో బాధపడుతుండగా ఈ రోజు వారి నివాసానికి వెళ్లి అతడిని పరామర్శించి యోగ క్షేమలు తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.ఈ కార్యక్రమంలో ఫెరోజ్,రాజారామ్,హరిశంకర్,ఠాకూర్,బషీర్,నిరంజన్ నరసింహ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర వాహనా తనిఖీలు..

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 31/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(చుంచుపల్లి) మండల లోని ఫోర్ ఇంక్లైన్ పంచాయతీ పరిధిలో గల ఐటిఐ వద్ద ఉన్న జాతీయ రహదారిపై శుక్రవారం టూ టౌన్ ఎస్ హెచ్ ఓ టి రమేష్ కుమార్ ఆదేశాల మేరకు నిరంతర వాహనాల తనిఖీ లలో భాగంగా భూక్య శ్రీనివాస్ ఎస్ఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న చలానాలను కట్టిస్తూ కొత్త చలానాలను విధిస్తూ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలను వివరిస్తూ హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతున్నారు త్రిబుల్ రైడింగ్ అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులకు వాటికి వాటి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తున్నారు ఈ తనిఖీ లలో ఏఎస్ఐ ఎస్తేరు రాణి, కానిస్టేబులు బన్నీ ,పూజిత, బుచ్చి రాములు ,గఫూర్, తదితరులు పాల్గొన్నారు



# బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పెబ్బేరు పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

ప్రజా గొంతుక పెబ్బేరు:





పెబ్బేరు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మున్సిపల్ చైర్ పర్సన్ గా పూర్తి బాధ్యతలు నిర్వర్తించి ఇటీవల కాలంలోనే చైర్ పర్సన్ బాధ్యతలకు వీడ్కోలు పలికిన, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ వారిని సన్మానించిన జ్ఞాపకాలను బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలతో శ్రీ గౌరవనీయులు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు శ్రీ గౌరవ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి దీవెనలతో వచ్చిన ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు గర్వంగా ఉందని ఇట్టి అవకాశం కల్పించిన వారికి జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

# అంగరంగా వైభవంగా ఈదమ్మ తల్లి దేవత పునః ప్రతిష్ట మహోత్సవం

-ముడవ రోజు భక్తులతో ఈదమ్మ తల్లి దేవత :-ఆలయ ప్రాంగణంకు భక్తుల సందడి

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జనవరి 31:-





కొల్లాపూర్ పట్టణ శివారులో వ్యవసాయ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి రూ, కోటి వ్యయంతో పునః నిర్మించిన ఈదమ్మ తల్లీ ఆలయం లో దేవత ప్రాణ ప్రతిష్ట కార్యక్రమము మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అంగారంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. మహాబలిపురం లో పవిత్రమైన కృష్ణ శిలతో తయారు చేయించిన ఈదమ్మ తల్లి దేవత విగ్రహని మూడు రోజులు పూజలు నిర్వహించి ఎంతో వైభవంగా పురోహితుల వేదమంత్రాలతో మహోత్సవ కార్యక్రమాని దిగ్విజయంగా మూడవ రోజు ఉదయం పురోహితులు వేదపండితుల సమక్షంలో పునః ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, గ్రామాల తాజా, మాజీ రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. మహిళలు పట్టణం లోని పుట్టింటి ఆడపిల్లలకు నూతన వస్త్రాలతో ఈదమ్మ తల్లి దేవత ఆలయం కు వచ్చి ఈదమ్మ తల్లి నీ దైవ దర్శనం చేసుకోవడం జరిగింది. బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా అగ్రభాగాన మంగళ వాయిద్యాలు, బైండ్లోల జమిడికల, తప్పెడ వాయిద్యాలతో, మార్మోగిపోయింది. ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం నుంచి వచ్చిన ఐదుగురు వేదపండితుల ఆధ్వర్యంలో ఈదమ్మ తల్లి దేవత విగ్రహాన్ని పూనః ప్రతిష్టించారు. ఆలయ ఆవరణలో హెూమం నిర్వహించడం జరిగింది. మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి దంపతులు, మహిళలు సైతం పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఉండి నడిపిస్తున్న ఆలయ ఉత్సవ కమటీ సభ్యులు ముడవ రోజు విజయవంతంగా ఉత్సవాలను పూర్తి చేయడం జరిగింది. ఈ ఉత్సవాల కు చుట్టూ పక్క గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు, అభిమానులు తరలిరావడం తో ఆలయ ప్రాంగణం సందడి గా మారింది.



# నిరంతర వాహనా తనిఖీలు..

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 31/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(చుంచుపల్లి) మండల లోని ఫోర్ ఇంక్లైన్ పంచాయతీ పరిధిలో గల ఐటిఐ వద్ద ఉన్న జాతీయ రహదారిపై శుక్రవారం టూ టౌన్ ఎస్ హెచ్ ఓ టి రమేష్ కుమార్ ఆదేశాల మేరకు నిరంతర వాహనాల తనిఖీ లలో భాగంగా భూక్య శ్రీనివాస్ ఎస్ఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న చలానాలను కట్టిస్తూ కొత్త చలానాలను విధిస్తూ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలను వివరిస్తూ హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతున్నారు త్రిబుల్ రైడింగ్ అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులకు వాటికి వాటి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తున్నారు ఈ తనిఖీ లలో ఏఎస్ఐ ఎస్తేరు రాణి, కానిస్టేబులు బన్నీ ,పూజిత, బుచ్చి రాములు ,గఫూర్, తదితరులు పాల్గొన్నారు

# అక్షయ ఎంటర్ ప్రైజెస్ షాప్ ను ప్రారంభించిన

ప్రజా గొంతుక జనవరి 31 డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





చందంపేటమండల పరిధిలోని పోలేపల్లి స్టేజ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ ఎంటర్ ప్రైజెస్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ,అక్షయ ఎంటర్ ప్రైజెస్ షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పి ఎ సి ఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కొండ్ర,శ్రీశైలంయాదవ్,నేరేడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వారెడ్డి,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మాజీ ఎంపీటీసీ కోతి యుగంధర్ రెడ్డి, గిరి యాదయ్య, మాజీ సర్పంచ్ పాప నాయక్, ఇప్ప సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, లోకసాని పద్మారెడ్డి, కుంభం నిరంజన్ గౌడ్, కుంభం సతీష్, కుంభం రామకృష్ణ, యువ నాయకులు బాబురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ మహిళ కూలీల మరణానికి ప్రభుత్వ వైపల్యమే కారణం

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ యంజియం హాస్పిటల్/ప్రతినిధి(నవీన్):







సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గొవర్ధనగిరిలో ఉపాధి హామీ పనిచేస్తూ అధికారుల నిర్లక్ష్యానికి బలైన ఇద్దరు మాహిళ కూలీ కుటుంబాల మరణానికి ప్రభుత్వ వైపల్యమే కారణమని మృతుల కుటుంబాలకు 30 లక్షల చొప్పున,ప్రమాదంలో గాయపడి కాలు కొల్పోయి నరకయాతన పడుతున్న మహిళ కూలీకుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం అందించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా అక్కన్న పేట మండలం గొవర్ధనగిరి సంజివరాయిని గుట్ట కింద పని చేస్తున్న సమయంలో జరిగిన ప్రమాద సంఘటనలో కాలు కొల్పోయి చికిత్స పొందుతున్న స్వరూపను యంజియంలో డిబిఎఫ్ బృందం పరమార్శించారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్,నరేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని ప్రదేశం,జరుగుతున్న పనుల పై అధికారుల కనీస పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని కూలీల మరణించిన సంఘటన పై న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు.ఇద్దరు మహిళ కూలీలు,అయిదుగురు కూలీలు గాయపడ్డప్పటకి ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ సంఘట స్థలాన్ని సందర్శించకపోడం తగదన్నారు.రాష్ట్ర మంత్రి,కలెక్టర్ వెంటనే బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన మహిళల కుటుంబానికి,గాయపడి కాలు కొల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని,బాధిత కుటుంబాలకు ఉపాధి కల్పించాలని,మమత,స్వరూప పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకొవాలన్నారు.స్వరూపకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలన్నారు.గాయాల పాలైన మరో నాలుగు కుటుంబాల కు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు.వారు పని చేయలేరు కాబట్టి వంద రోజుల వేతనం ఒకెసారి చెల్లించాలని కొరారు.రైతు భీమా లాగా కూలీలకు పది లక్షల భీమా పధకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు.ఇకనైన ఇందిరమ్మ ఆత్మీయ భరొసా పథకానికి ఉపాధి హమి షరతును ఎత్తివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పాల్గొన్నారు.



# ఎంగేజ్మెంట్ వేడుకల్లో హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి

నార్లవాయి గ్రామంలో గుండ్లపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ కర్ధూరి గట్టయ్య కుమారుడి ఎంగేజ్మెంట్ వేడుకలు నార్లవాయి గ్రామంలో జరగగా ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77వ జయంతి నీ సామాజిక,ప్రజా కవుల, కళాకారుల,స్మారక కమిటీ తెలంగాణ కన్వీనర్ సుధమల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నటువంటి మాజీ కార్పొరేటర్ ల్యాదల్ల బాలు,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు అరుణ్ కుమార్ బందెల,నలగంటి బాబు,బొడ్డు కరుణాకర్ సుధమల్ల రమేష్ సంపత్,శ్రీరాముల నర్సయ్య,శ్రీరాముల సారంగం బందేలా ప్రవీణ్,ల్యాదెళ్ళ ప్రభాకర్,మీద్దేపాక దయాకర్,ఒంటెల మునీందర్,బందేల బిక్షపతి,జన్ను మల్లేశం,ల్యదేల్ల భక్కులు తదితరులు పాల్గొన్నారు అందరికీ జై భీమ్లు ధన్యవాదములు తెలిపారు.

# పురుగుల మందు సేవించి యువకుడు మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన గోశిక అంజయ్య 29 అనే యువకుడు బుధవారం రాత్రి పురుగుల మందు సేవించగా కుటుంబ సభ్యులు గుర్తించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి తెలిపారు ఎస్సై కథనం ప్రకారం మృతుడు మద్యానికి బానిసై ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా బాధపడుతుండేవాడని డబ్బుల కోసం ఇంట్లో గొడవ పడుతున్నాడని రోహిణి పౌల్ట్రీ ఫామ్ లో పని పెట్టించిన త్రాగడం మానుకోక మందు తాగి మద్యం మత్తులో పురుగుల మందు త్రాగగా కుటుంబ సభ్యులు గుర్తించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు మృతుడి సోదరుడు గోశిక శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు



# త్రాగునీటి సరఫరా పై సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఫిబ్రవరి 1 నుండి 10 వరకు త్రాగునీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్ చేసి వేసవిలో మంచినీటి సరఫరా పై శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కరరావు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యలపై యాక్షన్ ప్లాన్ తయారుచేసి వేసవిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు ఈ సమావేశంలో మిషన్ భగీరథ డి ఈ సతీష్ ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ గ్రిడ్ డి ఈ సూర్య తేజ లతోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# బీసీ రాజకీయ యుద్ధ బేరి పోస్టర్ ఆవిష్కరణ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యతనివ్వాలి తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు తీన్మార్ జై

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 31)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో వరంగల్ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫిబ్రవరి 2 న జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు తీన్మార్ జై ఆధ్వర్యంలో పిలుపునిస్తూ శుక్రవారం " బీసీ రాజకీయ యుద్ధభేరి హలో బీసీ చలో వరంగల్ " పోస్టర్ ఆవిష్కరణ చేసిన బీసీ సంఘం నాయకులు ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు తీన్మార్ జై మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్లలో కులగనన రిజర్వేషన్ల ప్రకారమే బిసి అభ్యర్థులను ప్రకటించాలని బీసీ మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ ఏకమై బిసి రాజ్యాధికారానికి పోరాటం చేయాలని పిలుపునిస్తూ ఫిబ్రవరి 2న జరిగే బీసీ యుద్ధభేరిని మండలంలోని గ్రామ గ్రామాన నుండి బిసీలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక నాయకుడు తెలంగాణ కొమరయ్య, రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు ఉప్పు నరసయ్య, అడప ప్రభాకర్, అధికార ప్రతినిధి మామిడి శెట్టి చిరంజీవి బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకుటుంబాన్నిపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



గిరి ప్రసాద్ నగర్ కు చెందిన పస్తం మహేశ్వర్ ఇటీవల మరణించగా ఈ రోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటాను అని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్

## పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్)



వరంగల్ లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వాదించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.

## కాబోయే వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలిపిన...ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):





వర్ధన్నపేట మండలం,కట్ర్యాల గ్రామంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్-అర్చన కూతురు చి.ల.సౌ.లక్ష్మీప్రసన్న మరియు చి.సందీప్ గౌడ్ ఎంగేజ్మెంట్( నిశ్చితార్థం) కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు చోట్ బాయ్ ముఖ్య అతిధులుగా హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ ఓ బీ సీ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, మై నార్టీ జిల్లా నాయకులు %వీణ% వలిపాష,మహిళా మండల నాయకురాలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల సునీత గౌడ్,తాటికయాల కుమారస్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులుఏలికట్టే చిన్న రాజు, దొమ్మటి రాము,%వీణ% రషీద్,గ్రామ పంచాయితీ సీనియర్ నాయకులు మనుక (నక్క) మల్లయ్య లు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

శుక్రవారంతో ఐదు రోజులపాటు ముగిసిన ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు పెద్ద ఎత్తున తరలి వచ్చిన ఆర్యవైశ్య ప్రముఖులు

ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న మహిళలు ప్రజా గొంతుక న్యూస్,(జనవరి31) సూర్యాపేట:



లోక పావని శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. మొట్ట మొదటిసారిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి మాలాధారణ కమిటీ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఏర్పాటుచేసిన కార్యక్రమాలు శుక్రవారం 5 రోజు పూర్ణాహుతి తో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. 102 గోత్రీకులచే హెూమము, మహాపూర్ణ హుతి నిర్వహించారు. మహిళల పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాతకు ముడుపులు సమర్పించుకున్నారు. అమ్మవారికి చీరలు, రవిక ముడుపులు, ఒడి బియ్యం పోసి చల్లగా చూడాలని కోరుకున్నారు. అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవము సందర్భంగా ఊహించిన రీతిలో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో దేవాలయం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా దేవాలయం మాలాధారణ కమిటీ అన్ని ఏర్పాటు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ తది యరాధన కార్యక్రమం నిర్వహించారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ వాసవి మాల ధారణ కమిటీ, అన్ని వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు సింగిరి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ శ్రీ వాసవి మాలా ధారణ కమిటి నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్ ,కలకోట లక్ష్మయ్య,ఈగా దయాకర్ ,కక్కిరేణి శ్రీనివాసు , తోట శ్యామ్ ,గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్ ,చల్లా లక్ష్మి కాంత్ ,వెంపటి శబరి,యామా సంతోష్,రాచకొండ శ్రీనివాసు, నూక రవి,రుద్రంగి రవి, మంచాల శ్రీనివాస్ గుమ్మడవెల్లి శ్యామ్, వెంపటి రవి తేజ,దేవర శెట్టి సత్యనారాయణ,బజ్జూరి శ్రీనివాసు, జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, కలకోట అనిత, బిక్కుమళ్ళ లక్ష్మి, పబ్బతి వసంత,దేవర శెట్టి ఉమా రాణి,రాచకొండ జ్యోతి,తేడ్ల పల్లవి, మిట్టపల్లి రమేష్ శ్రీదేవి,గుండా ప్రేమ లత, మొరిశెట్టి నివేదిత, తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య హైదరాబాద్ పర్యటన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం

తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జాతీయ అధ్యక్షుడు శ్రీ తేజస్వి సూర్య హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈరోజు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్, జాతీయ నాయకుడు సాయి ప్రసాద్ సహా రాష్ట్ర నేతలు, కార్యకర్తలు ఆయనకు భారీ స్వాగతం పలికారు.స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నవారు.బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు %-% సేవెళ్ల మహేందర్,జాతీయ నాయకుడు %-% సాయి ప్రసాద్,తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర నాయకులు, కార్యకర్తలుతేజస్వి సూర్య పర్యటనలో ముఖ్య కార్యక్రమాలు.బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర నాయకులతో ప్రత్యేక సమావేశం,పార్టీ బలోపేతంపై కీలక చర్చలు,రాష్ట్రంలోని యువత, కార్యకర్తలతో భేటీ,ఈ కార్యక్రమంలో బీజేవైఎం నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం.తెలంగాణ బీజేపీ భవిష్యత్ కార్యాచరణపై కీలకంగా మారనున్న ఈ పర్యటనలో తేజస్వి సూర్య,పార్టీ వ్యూహంపై నేతలకు మార్గదర్శనం చేయనున్నారు.

## అనారోగ్య రుగ్మతలకు యోగ

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 31/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని నూతనంగా ఆధునికరించిన రుద్రంపూర్ ప్రగతి వనం పార్క్ నందు యోగ నేర్చుకొనుటకు ఆసక్తిగల ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు మరియు కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంత ప్రజలు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ నందు సంప్రదించి వారి యొక్క పేరులు నమోదు చేసుకోగలరని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం.షాలేం రాజు తెలియజేశారు . ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని యోగా ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా జీవించొచ్చని అలాగే యోగ చేయడం ద్వారా అనేక అనారోగ్య రుగ్మతలను తొలగిపోతాయని. యోగా అనేది ఒక ప్రాచీన భారతీయ వ్యాయామ పద్ధతి, ఇది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. యోగాలో వివిధ రకాల భంగిమలు, శ్వాస వ్యాయామాలు మరియు ధ్యానం ఉంటాయి. ముఖ్యమైన ప్రయోజనాలు శారీరక ఆరోగ్యం: కండరాలను బలోపేతం చేస్తుంది మరియు సాగదీస్తుంది.శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుంది.లరక్త ప్రసరణను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. మానసిక ఆరోగ్యం: ఒత్తిడిని తగ్గిస్తుంది. అని తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 31 జనవరి 2025.



చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామానికి చెందిన కేతిడి మధుసూదన్ రెడ్డి - సహస్ర రెడ్డి దంపతులను ఆశీర్వాదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిగారు, వారితో పాటు నియోజకవర్గ నాయకులు మరియు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మంద యాకయ్య గౌడ్,కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు బండి హరీష్, కేతిడి రవీందర్ రెడ్డి, చిలుపూరి వీరాస్వామి, అంబాల రంజిత్ కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ చేతులమీదుగా వినత పత్రం అందుకున్న సేవాదళ్ అధ్యక్షుడు గద్దగూటి. హరికృష్ణముదిరాజ్



ప్రజా గొంతుకప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నూతన సేవాదళ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గద్ద గూటి హరికృష్ణ ముదిరాజ్ . ఎన్నికైన శుభ సందర్భంగా శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కే ఎల్ ఆర్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ ఇంకా గొప్ప గొప్ప పదవులు సంపాదించుకోవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మంచి నాయకుడిలా పేరు సంపాదించుకోవాలని. సేవాదళ్ అధ్యక్షుడు గద్ద గూటి హరికృష్ణ ముదిరాజును అభినందించారు ఈ ఈ కార్యక్రమంలో నాయకులు దే ప భాస్కర్ రెడ్డి. కాకి ఈశ్వర్ . బంగారు గళ్ళ లాజర్. చాకలి యాదయ్య. ఇజ్రాయిల్. ఆవుల యాదయ్య. మంత్రి బాలరాజ్ . నేనావత్ రాజు నాయక్. ఒత్తుల వెంకటేష్ . స్వర్ణ గంటి సుభాష్ . ఇంద్రకంటి వెంకటేష్. రాజు. వెయ్యాల నరసింహ. సేవ్య నాయక్ . నరసింహ చారి. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు. వార్డ్ మెంబర్స్ . తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కీలకం

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి జయవాణికి పదవీ విరమణ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్, హుజూర్ నగర్




విభిన్న మనస్తత్వాలు గల విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి జయవాణి భావోద్వేగంతో అన్నారు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జయవాణి శనివారం పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ పదవీ విరమణ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన 40 ఏండ్ల ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు చదువుల పట్ల మక్కువ పెంచి వారి కెరీర్‌పై శ్రద్ధ చూపేలా ప్రోత్సహించానని తెలిపారు. తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను యువ తరానికి అందజేసేది ఉపాధ్యాయులు మాత్రమేనని అన్నారు. విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న,సహజ సామర్థ్యాలను వెలికి తీసి,వారికి అభిరుచి ఉన్న రంగంలో రాణించేలా ఎంతో మంది విద్యార్థులను ప్రోత్సహించానని తెలిపారు. విద్యార్థులకు నైతికత క్రమశిక్షణతో కూడిన విలువలను అందించడానికి తన వంతు కృషి చేశానని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన నాటి నుండి, రిటైర్మెంట్ అయ్యేంతవరకు తాను బోధించిన పాఠశాలల్లో తనకు సహకరించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలు జయవాణి, వెంకటేశ్వర్లు దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ దేవదానం, ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్,బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, జయప్రద ఉపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్,శ్రీదేవి,కొండా వెంకటేశ్వర్లు,మాతంగి ప్రభాకర్, ప్రసాద్,శేషగిరి,జనార్దన్ రెడ్డి,అన్వేష్,జగదీశ్వర్ రెడ్డి, శేఖర్, విజయలక్ష్మి,అరుణ,సుజాత,శైలజ, మున్నీ బేగం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక నైపుణ్య కేంద్రాలు...

## తెలంగాణను“స్కిల్స్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్”గా మార్చడమే లక్ష్యం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-






తెలంగాణను “స్కిల్స్ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్” గా తీర్చి దిద్దేందుకు జిల్లాలవారీగా ప్రత్యేక నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లో “డార్క్ మేటర్ టెక్నాలజీస్” పేరిట కెనడాకు చెందిన “కన్సలేషన్ సాఫ్ట్ వేర్” ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.“పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే నైపుణ్యమున్న మానవ వనరులు అవసరం. కంపెనీలు ఉద్యోగాల్లోకి తీసుకున్న తర్వాత తమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చదువుకునే సమయంలోనే వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నాం. చదువు పూర్తయ్యే నాటికి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చి దిద్దుతున్నాం. ఫలితంగా పరిశ్రమల డబ్బు, సమయం ఆదా అవుతుంది” అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. “మన దగ్గర టాలెంట్ కు కొదువ లేదు. తక్కువ పెట్టుబడితో అద్భుత ఆవిష్కరణలను చేసే సత్తా ఉంది. మరి ఎందుకు డీప్ సీక్ లాంటి అధునాతన ఆవిష్కరణలను చేయలేకపోతున్నాం. ఇప్పటికైనా హైదరాబాద్ లో ఉన్న పరిశ్రమలు ఈ అంశంపై దృష్టి సారించాలని కోరుతున్నా. తెలంగాణ యువత కూడా నైపుణ్యాలను పెంచుకోవాలి. ప్రభుత్వం తరపున మద్దతుగా ఉంటాం. మీకు ఉపాధి కల్పించే బాధ్యతను తీసుకుంటాం” అని వివరించారు. “జీసీసీలు భారత ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నాయి. ఈ ఏడాది వాటి విలువ 46 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లుగా ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. వచ్చే ఏడాది 60 బి.డాలర్లు, 2030 నాటికి 100 బి.డాలర్ల మార్క్ దాటుతుందని అంచనా వేస్తున్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జీసీసీలపై ప్రత్యేక దృష్టి సారించింది. తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంలో వీటిని భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. హైదరాబాద్ ను జీసీసీల హబ్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 400 జీసీసీలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. మరికొన్ని ప్రముఖ సంస్థలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి” అని పేర్కొన్నారు. “బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ ఎస్ ఐ) కు చెందిన 5 జీసీసీలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఈ రంగంలో 10 లక్షల మంది నిపుణులను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. బీఎఫ్ ఎస్ ఐ కన్సార్షియం సహకారంతో డిగ్రీ, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం నుంచే సంబంధిత సబ్జెక్టులను బోధిస్తున్నాం. పట్టా చేతికి వచ్చే నాటికి వారంతా నిపుణులుగా తయారవుతారు. ఫలితంగా చదువు పూర్తయ్యే నాటికే ఉపాధి అవకాశాలు లభిస్తాయి” అని అన్నారు. “ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో కంపెనీలను స్థాపించేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం. త్వరలోనే క్వాంటమ్ కంప్యూటింగ్ కు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ప్రారంభించబోతున్నాం. కెనడాకు చెందిన కన్సలేషన్ సాఫ్ట్ వేర్ లో వేయికి పైగా కంపెనీలున్నాయి. ఈ సంస్థ భారత్ లోనే తన మొదటి జీసీసీని హైదరాబాద్ లో డార్క్ మేటర్ టెక్నాలజీ పేరిట ప్రారంభించడం సంతోషదాయకం. ఈ సెంటర్ వల్ల 800 మందికి ఉపాధి కలుగుతుంది. భవిష్యత్తులో ఈ సంఖ్య 2వేలకు చేరుతుంది” అని అన్నారు. కార్యక్రమంలో కన్సలేషన్ సర్వీసెస్ (పెర్సస్ డివిజన్) ప్రెసిడెట్ స్కాట్ స్మిత్, డార్క్ మేటర్ టెక్నాలజీస్ సీఈవో, సీఆర్వో సీన్ డుగాన్, చీఫ్ రిస్క్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ మైకేల్ హాక్, డార్క్ మేటర్ ఇండియా ప్రెసిడెంట్, ఎండీ రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబర కార్యక్రమంతో

## ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు

### సాదాసీదాగా సమ్మిరెడ్డి ఉద్యోగ విరమణ

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి:ఉద్యోగ విరమణ సన్మానోత్సవాన్ని వివాహం, జన్మదిన వేడుకల తరహాలో ప్రభుత్వ ఉద్యోగులు, బంధుమిత్రులు సపరివార సమేతంగా అట్టహాసంగా నిర్వహించు కుంటున్న ప్రస్తుత తరుణంలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందుకు భిన్నంగా తన పాఠశాలలో చివరి పని దినం రోజున సైతం విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ అత్యంత సాదాసీదాగా ఉద్యోగ విరమణ చేశారు. అత్యంత నిరాడంబరంగా రిటైర్ ఉపాధ్యాయుడు కార్యక్రమంలో పాల్గొని ఆదర్శంగా నిలిచారు.వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా భీమదేవర పల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు బోధకుడిగా పనిచేస్తున్న మార్పాటి సమ్మిరెడ్డి 27 సంవత్సరాల 11 నెలల ఉద్యోగ జీవితాన్ని తాను చదువుకున్న పాఠశాలలోనే శుక్రవారం రోజున ముగించారు. విద్యార్థిగా తాను విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన పాఠశాలలోనే ఉద్యోగ జీవితాన్ని సైతం ముగించడం పట్ల సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం నిర్వహించిన సాధారణ సమావేశంలో ఎంఈఓ సునీత రాణి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి మరియు సమీప బంధువులైన స్థానిక మండలంలో ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న అనిత ,సునీత, సంపత్ రెడ్డి, మిత్రులు రవీందర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. అత్యంత చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు నిర్వహించి రిటైర్ అయిన సమ్మిరెడ్డి సేవలను కొనియాడారు. ఆయన వ్యక్తిగత, వృత్తి జీవితంలో సైతం విలువలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల ఫొటోలతో కూడిన జ్ఞాపికను ఆయనకు జిహెచ్ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది బహుకరించారు.రిటైర్ ఉపాధ్యాయుడు సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగి గా తన కర్తవ్యాన్ని శక్తి మేరకు పూర్తి చేయగలిగానని, ఆడంబరాలు లేని సాధారణ జీవితాన్ని తాను ఇష్టపడతానని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైతే రిటైర్ అనంతరం సైతం తాను పాఠశాలలో వారికి సేవలు అందించగలరని హామీ ఇచ్చారు.




## లేబర్ కమిషనర్ ను కలిసిన భవన నిర్మాణ కార్మికులు..

### చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన భవన రంగాల కార్మికులు



ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం నుండి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం మండల అధ్యక్షులు జేరిపోతుల రాజు ఆధ్వర్యంలో టీ అంజయ్య భవన్లో జరిగే లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రన్న పిలుపుమేరకు ఈరోజు టి అంజయ్య భవనం హైదరాబాదులోని లేబర్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడానికి తెలంగాణ వ్యాప్తంగా 10 రంగాల కార్మికులు వేలాదిగా తరలి వెళ్తున్నామని మా కార్మికుల హక్కుల కోసం వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ సంస్థకు అప్పజెప్పకుండా ప్రభుత్వం దాన్ని తక్షణమే ఆపాలని. ఒకవేళ ఆపకపోతే లక్షలాది మంది కార్మికులము అసెంబ్లీని ముట్టడిస్తామన్నారు,తక్షణమే ప్రభుత్వం దాన్ని నిలిపివేయాలిని కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి 5000 రూపాయలు పింఛన్ సౌకర్యం కల్పించాలి 50 సంవత్సరాలు దాటిన కార్మికునికి లేబర్ కార్డు కార్డును జీవితకాలం కొనసాగించాలి కార్మికులు అనునిత్యం సిమెంటు ఇసుక దుమ్ములో పని చేసి జబ్బు బారిన పడితే మెరుగైన హాస్పిటల్ ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలి .ప్రభుత్వం ప్రమాద శాతం మరణించిన కార్మికునికి 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలి . సాధారణంగా చనిపోయిన కార్మికునికి 5 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలి. ప్రమాదవశాత్తు అంగవైకల్యం అయిన కార్మికునికి 6 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి. గత ప్రభుత్వంలో కార్మికులకు అన్యాయం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 12 నెలలు అవుతున్న కార్మిక శాఖ మంత్రిని నియమించలేదు తక్షణమే కార్మిక శాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు .వెల్వర్ బోర్డుకు చైర్మన్ తక్షణమే నియమించాలి . ఆ చైర్మన్ భవన కార్మికుడై ఉండాలి. ప్రభుత్వం మా డబ్బులకు మేము రక్షణగా ఉంటాం కార్మికులకు న్యాయం జరిగే విధంగా మేము చూసుకుంటాం కాబట్టి కార్మికుని చైర్మన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ వ్యాప్తంగా ఏ లేబర్ ఆఫీసులో చూసినా ఫైళ్లు కుప్పల్ కుప్పలు పెండింగ్ ఫైల్స్ పడి ఉన్నాయి వెంటనే కార్మికులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు మరియు కేసిరెడ్డి పల్లి గ్రామ కమిటీ కార్మిక శాఖ భవన్లో హాజరై భవన నిర్మాణ రంగాల కార్మికులు ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు దామర బాల నరసయ్య, తుడుం రాజ్ కుమార్, అల్వాల గాలయ్య కుక్కుడాల పాండురంగం, గుడ్ల మనోహర్, ఇరుగు మహేందర్, బొడ్డు కిష్టయ్య, గద్దరాసురాజు, కొల్లూరి రాములు, గాదెపాక లింగం, యాదయ్య, సుందు కనకయ్య, కంతి ఎల్లయ్య, కంతి యాకూబ్, గోనెల మహేష్, తుడుంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కురుమ సంఘం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు గా కర్రే నరేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం వద్ద మండల అధ్యక్షుడు జూకంటి కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బచ్చన్నపేట మండల యూవజన కురుమ సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులుఆత్మూరికనకయ్య ,అధ్యక్షుడు కర్రే నరేష్,ఉపాధ్యక్షులు మ్యాకల రమేష్ , బండారి అశోక్, పరిదే శ్రీశైలం ,ప్రధానకార్యదర్శిబుడిగే నవీన్, కోశాధికారి కన్నే అశోక్,ప్రచార కార్యదర్శి బియ్య అశోక్,సంయుక్త కార్యదర్శులు జంగిటి రాజు,మల్ల కరుణాకర్ ,ఎనుగుల నాగరాజు,కార్యవర్గ సభ్యులు చెట్కూరి రాజు,పబ్బల రాజు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుఈ యొక్క కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు మధుసూదన్ కురుమ,రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి చౌదరిపల్లి రవి కుమార్, కురుమ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు అలేటి రాజు కురుమ,జిల్లా ప్రధాన కార్యదర్శి జయ మల్లేశం,కురుమ రాష్ట్ర ఒగ్గు కళాకారులు రాగాల సారయ్య కురుమ,గుల్లని మధు కురుమ,మండల బేజాడి సిద్దులు, తుప్పతి చంద్రయ్య,జంగిటి సిద్దులు,ఎనుగుల కనకయ్య,ఎంటే శ్రీనివాస్, కరికే కరుణాకర్,పరిదే సత్తయ్య,మల్ల సిద్దులు,మంత్రి కరుణాకర్,గుత్తి సిద్దులు, కర్రే మల్లేశం, మల్ల అనిల్ , గున్నాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో ఆటో కార్మికుడి మృతి..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆటో కార్మికుడు గుంటి పల్లి శ్రీనివాస్ అకస్మాత్తు గుండెపోటు రావడంతో మృతి చెందారు. రోజువారీగా జనగామ బచ్చన్నపేట రూట్ లో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవారు. ఫ్రీ బస్సులు కావడంతో ఆటో కార్మికుడికి ఆర్థిక భారం పెరిగింది. అయినా వచ్చిన దాంట్లో కుటుంబం పోషిస్తూ బిడ్డ పెళ్లి చేయాలని, సొంత ఇల్లు నిర్మించుకోవాలని కష్టపడుతుండగా, అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో తన ఆటోలోనే ఆసుపత్రికి వెళ్లి అక్కడే మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని బచ్చన్నపేట ఆటో యూనియన్ అధ్యక్షుడు పస్తం ఐలయ్య కోరారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు ఆటో కార్మికుడి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎద్దు రమేష్, సందెల లక్ష్మణ్ ,గౌటే సిద్ధులు, సుధాకర్ రెడ్డి, భాస్కర్, లక్ష్మణ్ ,కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## గుడుంబా తరలిస్తున్న ఇద్దరు మహిళలు అరెస్ట్ కేసు నమోదు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (జనవరి 31)హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో గురువారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు మహిళలు గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద యూరియా సంచులు పట్టుకొని నిలబడగా పోలీసులకు అనుమానం రావడంతో వారిని అడగగా గుడుంబా అని వారే ఒప్పుకోవడంతో వారి వద్దనుండి 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు.





## పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ కుమార్తె

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం :జనవరి31నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ నందు నాగార్జున సాగర్ నియోజక వర్గం,ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ హాలియా వాస్తవ్యులు అయినటువంటి షేక్ షాకీర్ యొక్క కుమార్తె పుట్టిన రోజు వేడుకలు కుటుంబ సభ్యుల,మరియు స్నేహితురాళ్ళతో ఘనంగా జరుపుకున్నారు

# అవినీతి అక్రమార్కులను సమాజంలోదోషులుగాచూపిద్దాం

## :-ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రజా గొంతుక న్యూస్ చిన్నంబావి జనవరి:- నియోజకవర్గంలోని ప్రజల సంపదను, ప్రభుత్వ ఆస్తులను, ప్రజాధనాన్ని కొల్లగొట్టే అవినీతిపరులను, అక్రమార్కుల,ను సమాజంలో దోషులుగా చూపిస్తామని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు విలాసాగరం పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాతూ. సమాజంలో రోజురోజుకు అవినీతి అక్రమాలు మితిమీరిపోతున్నాయని, అన్ని వ్యవస్థలలో స్వార్ధపరులు ఎక్కువై ప్రజల గురించి ఆలోచించేవారు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మార్పు, చైతన్యం కోసం ప్రత్యేక ఉద్యమాలు జరగాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే జిల్లా కమిటీలు, మండలాల కమిటీలు, జోనల్ కమిటీలు, వేస్తామని తెలియజేశారు. ఈ కమిటీల ద్వారానే ప్రజల సమస్యలు అవినీతి, ను గుర్తించి సమస్యలను సంస్థ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది అనే ఉద్దేశంతోనే గ్రామ స్థాయి నుంచి ప్రజల్లోన మార్పు తీసుకురావడం కొరకే ఈ కమిటీలు ఏర్పాటు చేస్తాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇమ్మడి ప్రణయ్, బూర్ల వంశీ, కాసారపు శ్రీనివాస్ గౌడ్, అనిల్ రెడ్డి, రవి గౌడ్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

